

రంగనాయక సాగర్‌లో ప్రమాదం 2లో..

APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com



ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్ 2లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | ఆదివారం | 04 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 273 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

# కొట్టుక తిట్టుక!

- పాకిస్తాన్ ఆర్థిక మూలాలపై భారత్ దెబ్బ
- తాజాగా పాక్‌పై ఇండియా మరో ఆర్థిక దాడి
- ఆ దేశ దిగుమతులపై పూర్తి నిషేధం విధింపు
- రోజురోజుకు ఇబ్బందుల్లోకి కూరుకుంటున్న పాక్



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

దేశ భద్రతను దృష్టిలో ఉంచుకుని, పాకిస్థాన్‌పై ఆర్థికంగా ఒత్తిడి తెచ్చేందుకు భారత ప్రభుత్వం పాక్ దిగుమతులపై నిషేధం విధించింది. ఈ నిషేధం విదేశీ వాణిజ్య విధానం 2023లో భాగంగా కొత్త నిబంధనగా చేర్చబడింది. దీనిలో భాగంగా, పాకిస్థాన్ నుంచి ఉత్పత్తులు దిగుమతి చేసుకునే లైసెన్సులను రద్దు చేయడం, ఎలాంటి సరుకుల ప్రవేశానికి అనుమతి ఇవ్వకపోవడం వంటి చర్యలు తీసుకున్నారు. ఈ నిషేధంతో పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థపై గణనీయమైన ప్రభావం పడే అవకాశ ముంది. భారత ప్రభుత్వం ఈ చర్యను అంతర్జాతీయ వేదికలపై కూడా న్యాయ బద్ధంగా నిలబెట్టే ప్రయత్నం చేయనుంది. ఉగ్రవాదంపై సోరులో ఇది ఒకటని తెలి పారు. పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత భారత్-పాకిస్థాన్ సంబంధాలు మరింత దిగజారా యి. ఈ క్రమంలోనే భారత ప్రభుత్వం పాకిస్థాన్ నుంచి అన్ని రకాల దిగుమతులపై నిషేధం విధించింది. జాతీయ భద్రత, ప్రజా ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ నిషేధం వెంటనే అమలులోకి వచ్చింది. రవాణాలో

మిగతా 4వ పేజీలో..

## రైతులను విస్మరించిన కాంగ్రెస్

- రేవంత్ పాలనపై భ్రమలు తొలగిపోయాయి
- సర్కారు తీరుపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే వేముల విమర్శలు



**నిజామాబాద్- నీలగిరివార్త :**

వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాల పరిస్థితి దయనీయంగా ఉందని బిఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి అన్నారు. రైతులకు ఉచితంగా ఎరువులు ఇవ్వడంలేదు. రుణమాఫీ సరిగా చేయలేదు. కనీస మద్దతు ధరకు పంటల కొనుగోలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని శనివారం నాడిక్కడ తనను కలిసిన మీడియా మిత్రులతో అన్నారు. ఇందులో భాజపా పాత్ర కూడా ఉందని ఆరోపించారు. తెలంగాణ సమాజానికి కాంగ్రెస్ పాలన ప్రమాదకరంగా మారిందని, ఈ ప్రభుత్వాన్ని సాగనంపాల్సిన సమయం వచ్చిందని అన్నారు. అన్నదాతలకు బిఆర్ఎస్, కెసిఆర్ ఎప్పుడూ అండగా నిలిచిందని అన్నారు. తెలంగాణ ఏర్పాటు వల్ల రైతులు, వారి కుటుంబాలు బాగుపడ్డాయని అన్నారు. ఒక్క కెసిఆర్ మాత్రమే రైతులకు మేలు చేయగలరని

మిగతా 4వ పేజీలో..

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,మంత్రులపై సీఎం రేవంత్ మరోమారు సీరియస్?

- మంత్రుల్ని, ముఖ్యనేతల్ని కనపడితే చాలు అదే పనిగా క్లాస్?
- ప్రతిపక్షాలపై మండిపడే సీఎం కాస్తా తమపై సీరియస్ కావడంతో షాక్?
- అన్నీ నేనే చూసుకోవాలా? ప్రతిపక్షాల విమర్శలపై నేనొక్కడినే మాట్లాడాలా?
- ప్రభుత్వం చేసే మంచి పనుల్ని ప్రజల్లోకి తీసుకెళ్ల లేకపోతున్నారని ఆగ్రహం?
- ఎవరేం చేస్తున్నారో? తెలుసని, తమని కాదన్నట్లుంటే ఏంచేయాలో తెలుసు?



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇటీవల చాలా కోపంగా ఉన్నారు. మంత్రులను ముఖ్య నేతలను కనపడితే చాలు అదే పనిగా క్లాస్ పీకుతున్నారు. ఇన్నాళ్లు ప్రతిపక్షాలపై మండిపడే సీఎం కాస్తా ఇప్పుడు తమపైనా సీరియస్ అవతుండటంతో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు షాక్ అవుతున్నారు. కొందరు మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే ల పనితీరుపై అసంతృప్తిగా ఉన్న సీఎం వారికి క్లాస్ తీసుకున్నట్లు సమాచారం.ఇకపై సీరియస్‌గా పని చేయాలని వార్నింగ్ ఇచ్చినట్లు కాంగ్రెస్ వర్గాల్లో విస్తృత చర్చకు జరుగుతుంది.ప్రతిపక్షాలు ప్రభుత్వం పై చేసే విమర్శలపై ఎమ్మెల్యేలు మాట్లాడకుండా

మిగతా 4వ పేజీలో..

# 42 సార్లు ఢిల్లీ వెళ్లినా సీఎం రేవంత్ సాధించింది గుండుసున్నా

- మాజీ మంత్రి హరీశ్ మండిపాటు
- సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లడం వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ
- హామీ కూలీలకు నెలలుగా వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం చోద్యం
- ఢిల్లీలో చక్కెర్లు, ఉపాధిహామీ కూలీల పనిదినాలు తగ్గింపు?
- తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గం
- సీఎం రేవంత్ ఢిల్లీకి వెళ్లడం వల్ల లాభం కంటే నష్టమే ఎక్కువ



**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**

ఢిల్లీకి 42 సార్లు వెళ్లినా సాధించింది గుండు సున్నా అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ మాజీ మంత్రి హరీశ్ రావు ఎద్దేవా చేశారు. ఈ మేరకు ఆయన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం వల్ల లాభం కంటే నష్టం ఎక్కువ జరిగిందంటూ పేర్కొన్నారు. తెలంగాణకు జరిగే నష్టంపై నోరు మెదపకపోవడం దుర్మార్గమని మండిపడ్డారు. మరోవైపు ఉపాధి హామీ కూలీలకు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం చోద్యం చూస్తోందని వారి జీవితాలతో ఆడుకుంటుందని మండిపడ్డారు.ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం, మరోవైపు కేంద్ర ప్రభుత్వం రెండు కలిసి ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేస్తున్నాయని హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రానికి మంజూరైనా నరేగా పని దినాలను కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించడం శోచనీయమని అన్నారు. 2024-25లో రూ.12.22 కోట్ల పనిదినాలు మంజూరు చేయగా, ఈ సంవత్సరం కేవలం రూ. 6.5 కోట్ల పనిదినాలకే పరిమితం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్, బీజేపీకి చెరో 8 మంది ఎంపీలు ఉన్నా ఎలాంటి ప్రయోజనం లేకుండా పోతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే నరేగా పనిదినాలు పెంచాలని డిమాండ్ చేశారు.

## పునరుజ్జీవన దిశగా ప్రాణహిత-చేవెళ్ల

**ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ**



**కామారెడ్డి- నీలగిరివార్త :**

జిల్లాలోని మల్టీస్టేజ్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ అయిన ప్రాణహిత-చేవెళ్ల పునరుజ్జీవన దిశగా సాగుతుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ అన్నారు. కామారెడ్డి జిల్లా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో ఇరిగేషన్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, అనంతరం మీడియాతో మాట్లాడారు. కామారెడ్డి ప్రజల జీవనాధారం ఈ ప్రాజెక్టు అని పేర్కొన్న ఆయన, ప్రాజెక్టు పూర్తయితే కామారెడ్డి, ఎల్లారెడ్డి నియోజకవర్గాలలో రూ.2 లక్షల ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఇటీ-వల ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో సమీక్షలో కూడా ప్రాజెక్టు పురోగతిపై చర్చించామని తెలిపారు. కొండం చెరువు వద్ద ప్రాణహిత ప్రాజెక్టు ప్రాథమికంగా 0.80 టీ-ఎంసీలకు డిజైన్ చేయబడిందని, అయితే గత ప్రభుత్వ హయాంలో

మిగతా 4వ పేజీలో..

## పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల స్కాం

**మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణ**



**హైదరాబాద్- నీలగిరివార్త :**

పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల కుంభకోణం జరిగిందని బీఆర్ఎస్ నేత, మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు. పత్తి కొనుగోళ్ల కుంభకోణంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి హస్తం ఉందని విమర్శించారు. రైతులు క్వింటాకు రూ.2వేలు నష్టపోయారని అన్నారు. తెలంగాణ భవన్‌లో శనివారం నాడు మీడియాతో సుదర్శన్ రెడ్డి మాట్లాడారు. రైతు దగ్గర క్వింటాల్ పత్తిని రూ.5వేలకు

మిగతా 4వ పేజీలో..

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

- కులగణన అంతా తప్పుల తడక వ్యవహారం
- మండిపడ్డ ఎంపి డికె అరుణ




**మహబూబ్‌నగర్- నీలగిరివార్త :**

కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. శనివారం మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాల యంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీ డీకే అరుణ మాట్లాడుతూ.. ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలి పారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కుల గణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని

మిగతా 4వ పేజీలో..

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

**పలు జిల్లాలకు వాతావరణశాఖ హెచ్చరిక**



**హైదరాబాద్- నీలగిరివార్త :**

తెలంగాణలో వాతావరణం ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక ప్రకటన చేసింది. పలు జిల్లాల్లో భారీ వర్షాలు ముంచెత్తనున్నట్లు పేర్కొంది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు- భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు

మిగతా 4వ పేజీలో..

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

- అవినీతికి చోటు లేకుండా కఠిన చర్యలు
- పేదలకే ఇళ్లు దక్కేలా చూసే బాధ్యత మీదే
- యువ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి సూచన



**హైదరాబాద్- నీలగిరివార్త :**

పేదోడి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ ఏడాది రూ.22వేల కోట్లతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లను నిర్మిస్తామని ప్రకటించారు. పైలట్ గ్రామాల్లో ఇళ్ల నిర్మాణం చురుగ్గా జరుగుతోందని అన్నారు. మిగిలిన గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక కొద్ది రోజుల్లోనే పూర్తి చేస్తామని మంత్రి పొంగులేటి

మిగతా 4వ పేజీలో..

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

- సన్నం బియ్యం పంపిణీపై మంత్రి పొన్నం వెల్లడి
- హిమాయత్ నగర్‌లో బియ్యం పంపిణీ ప్రారంభించిన మంత్రి



**హైదరాబాద్- నీలగిరివార్త :**

ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ వల్లే హైదరాబాద్‌లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ ఆలస్యమైందని హైదరాబాద్ జిల్లా ఇంచార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హిమాయత్ నగర్ ఆదర్శ బస్తీలో పౌరసరఫరాల దుకాణం 602లో లబ్ధిదారులకు సన్న బియ్యం ఆయన సన్న బియ్యం పంపిణీ చేశారు. అనంతరం నారాయణ గూడ గాంధీ కుటీర్ వద్ద సన్న బియ్యం లబ్ధిదారుడు ఇంట్లో భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ భారతదేశంలో మొదటిసారి ధనవంతుడు, పేదవాడు అనే తేడా లేకుండా.. అందరూ సన్న బియ్యం తినాలనే

మిగతా 4వ పేజీలో..

## మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

- దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నాం
- దానికి సహకరించేవారిని కూడా వదిలిపెట్టం
- మరోఆరు ఘాటు హెచ్చరిక చేసిన ప్రధాని మోడీ
- అంగోలా అధ్యక్షుడి పర్యనటతో సంయుక్త మీడియా సమావేశం



**న్యూఢిల్లీ- నీలగిరివార్త :**

మానవాళి మనుగడకు టెర్రరిజం అతి ప్రమాదకరమైనదని ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు అని ప్రధాని మోదీ అన్నారు. దాన్ని ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ప్రధాని మోదీ భేటీ అయ్యారు. అనంతరం వీరిద్దరూ కలిసి సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనను మోదీ ప్రస్తావించారు. రెండు దేశాలు ఉగ్రవాదం తగదని నమ్ముతున్నాయి. టెర్రరిజాన్ని సపోర్టు చేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్న దృఢనిశ్చయంతో ఉన్నాము. సరిహద్దుల దగ్గర టెర్రరిజాన్ని అరికట్టడంతో మాకు సహకరిస్తున్నందుకు అంగోలాకు కృతజ్ఞతలు అని ప్రదాని తెలిపారు. ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద ముప్పు...

మిగతా 4వ పేజీలో..

## రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

- తెలంగాణలో రహదారుల విస్తరణకు కృషి
- రేపు హైదరాబాద్‌కు కేంద్రమంత్రి గడ్కరీ రాక
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్- నీలగిరివార్త :**

రహదారులు అభివృద్ధి చెందినప్పుడే పెట్టుబడులు వస్తాయని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. భారత్ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం పదేళ్లుగా జాతీయ రహదారులను అభివృద్ధి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ నెల 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కారీ తెలంగాణకు రానున్నారు. 5,416 కోట్ల రూపాయలతో 26 ప్రాజెక్టులకు

మిగతా 4వ పేజీలో..



# ధాన్యం దిగుబడుల్లో తెలంగాణ నంబర్ వన్

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి

హనుమకొండ- నీలగిరివార్త : ధాన్యం దిగుబడిలో దేశంలోనే తెలంగాణ మొదటి స్థానంలో ఉందని మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి తెలిపారు. రైతుల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న సానుకూల వైఖరికి ధాన్యం దిగుబడే నిదర్శనమని చెప్పారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నీటిపారుదల, పౌరసరఫరాల శాఖలపై హనుమకొండ కలెక్టరేట్‌లో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ మాట్లాడుతూ.. రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం పంపిణీని చరిత్రాత్మక అంశంగా పేర్కొన్నారు. సన్నబియ్యం పంపిణీకి మించిన సంక్షేమ పథకం మరొకటి లేదన్నారు. అర్హులైన పేదలందరికీ ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తామని తెలిపారు. కలెక్టర్ వెల్లపై చేసిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు ఇవ్వబోతున్నామని.. రాష్ట్రంలో రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియ అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో చారిత్రక, విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సన్న బియ్యంతో



కడుపునిండా అన్నం పెడుతున్న ప్రభుత్వం తమదేనని.. ఎంత ఖర్చైనా సరే నిరుపేదలకు సన్న బియ్యం అన్నం అందించడమే మా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక ఇరిగేషన్, వ్యవసాయ శాఖలకు ప్రాధాన్యత ఇస్తున్నామని.. ఇందులో భాగంగానే ఏ రాష్ట్రంలో పండని విధంగా తెలంగాణలో వానాకాలం, యాసంగిలో వరి పండిందని తెలిపారు. రాష్ట్రంలో 2.80 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతులు పండించారని.. రెండు సీజన్లలో రబీ, యాసంగి సీజన్లలో సన్న ధాన్యానికి రూ.500 రాష్ట్ర ప్రభుత్వం బోనస్‌ను ఇస్తోందని.. ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తోందని పేర్కొన్నారు. ఎఫ్‌సీఐకు ధాన్యం అమ్మే రాష్ట్రాల్లో తెలంగాణే ముందు వరుసలో ఉందని తెలిపారు. దేవాధుల ప్రాజెక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఉందన్నారు. దేవున్నపేట శివారులోని దేవాదుల పంప్ హౌస్‌ను కూడా సందర్శించామన్నారు. భద్రకాళి చెరువు పునరుద్ధరణ పనులను, సుందరీకరణ పనులను భారీ స్థాయిలో చేపట్టామని తెలిపారు.

దేవాదుల ప్రాజెక్టు పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. తాము అధికారంలోకి వచ్చాక నీటిపారుదల శాఖను ప్రక్షాళన చేస్తున్నట్లు- తెలిపారు. ఈ శాఖలోని అన్ని సమస్యలను రెండేళ్లలో అధిగమిస్తామన్నారు. సీతమ్మసాగర్‌కు 68 టీ-ఎంసీల గోదావరి జలాలు కేటాయించామన్నారు. కేంద్రంతో అనేక సార్లు చర్చించి నీటి వాటాను దక్కించుకున్నట్లు ఉత్తమ్ తెలిపారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను ఈ సీజన్‌లో పూర్తి చేస్తామన్నారు. రైతులకు నీరందించి సాగును సస్యశ్యామలంగా చేయడానికి కృషి చేస్తిన్నామన్నారు. రైతన్నల అద్భుతంగా పంటలను పండించారన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు రైతుల నుంచి ప్రభుత్వమే ధాన్యం కొనుగోలు చేస్తోందని చెప్పారు. అర్హులైన లబ్ధిదారులు అందరికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామన్నారు.

## రంగనాయక సాగర్‌లో ప్రమాదం

సరదాగా ఈత కొడుతూ ఇద్దరు గల్లంతు

సిద్దిపేట- నీలగిరివార్త : జిల్లాలో విషాద ఘటన చోటుచేసుకుంది. చిన్నకోడూర్ మండలంలోని రంగనాయక సాగర్ రిజర్వాయర్‌లో శనివారం నలుగురు గల్లంతయ్యారు. వీరంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. ప్రమాదవశాత్తు రిజర్వాయర్‌లో మునిగి ఇద్దరు విద్యార్థులు మృతి చెందారు. మృతులను మిరాజ్ (15), అర్బాస్ (15)గా గుర్తించారు. వరంగల్‌కు చెందిన రెండు కుటుంబాలు హైదరాబాద్ వెళ్తూ.. మార్గమధ్యంలో రంగనాయక్ సాగర్ వద్ద ఆగాయి. సరదాగా ఈత కొడుతుండగా.. వీరిద్దరూ నీట మునిగారు. కొద్దిసేపటికి గుర్తించిన కుటుంబ సభ్యులు.. వారి కోసం ఎంత వెతికినా ఆచూకీ దొరకలేదు. కొద్దిసేపటి తర్వాత మిరాజ్ మృతదేహం లభ్యమైంది. సమాచారం అందుకున్న పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకున్నారు. అర్బాస్ మృతదేహం కోసం గాలిస్తున్నారు. స్థానికుల సహాయంతో గజ ఈతగాళ్లను రప్పించి గాలింపు చర్యలు చేపట్టారు. ఘటన స్థలంలో పోలీసులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు.

## హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం

మొదటి పేజీ తరువాయి

కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమి-టె-షన్‌కి వెళ్తున్నామన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు- కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటుంబానికి డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటుగా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్‌తో ఆలస్యం

మొదటి పేజీ తరువాయి

ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఉగాది పండగ నుంచి సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మక నిర్ణయమని.. ఈ పథకం పేద ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతోందన్నారు. ఎన్నికల కోడ్ వల్ల ఏప్రిల్ నెలలో సన్న బియ్యం పంపిణీ చేయలేదన్నారు. ఈ నెల ఒకటో తేదీ నుంచి హైదరాబాద్‌లోని 653 రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ ప్రారంభించామని తెలిపారు. తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్పారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ కొత్త రేషన్ కార్డులు ఇస్తున్నామని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలుగా రేషన్ కార్డులు ఇవ్వలేదని.. కనీసం మార్పులు చేర్పులు కూడా చేయలేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం కుల గణన సర్వే, ప్రజా వాణి అప్లికేషన్, రెగ్యులర్‌గా ఎమ్మార్వో ఆఫీసుల నుంచి వచ్చిన అప్లికేషన్ల ద్వారా రేషన్ కార్డులు ఇచ్చే ప్రక్రియ జరుగుతుందన్నారు. హైదరాబాద్ మున్సిపాలిటీ అప్లికేషన్ల ద్వారా వెళ్తున్నామన్నారు. హైదరాబాద్ ప్రజలు ఈ సన్న బియ్యం పథకాన్ని ఉపయోగించుకొని ఈ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, యువ వికాసం పథకం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## అందాల పోటీలకు భారీగా ఏర్పాట్లు

లోటుపాట్లు లేకుండా చూడాలని సిఎస్ ఆదేశం



హైదరాబాద్- నీలగిరివార్త : ఈ నెల 10వ తేదీ నుండి హైదరాబాద్‌లో జరగనున్న మిస్ వరల్డ్ 2025కు సంబంధించిన ఏర్పాట్లపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు సీనియర్ పోలీసు అధికారులు, ఇతర శాఖల ఉన్నతాధికారులతో శనివారం తెలంగాణ రాష్ట్ర సచివాలయం నుండి టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ముఖ్య మంత్రి సూచనల మేరకు ఈ ప్రతిష్ఠాత్మక కార్యక్రమానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా విస్తృత స్థాయి ఏర్పాట్లు చేయాలని ఆయన అధికారులను ఆదే శించారు. ముఖ్యమంత్రి ఇటీవల నిర్వహించిన సమీక్ష సమావేశంలో సూచించిన విధంగా చేపట్టిన ఏర్పాట్లపై సవివరమైన నివేదికను అందించాలని సీఎస్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు ప్రపంచ నలుమూలల నుండి వచ్చే అతిథులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు- చేయాలని పోలీసు శాఖ ను ఆదేశించారు. విమానాశ్రయం, హోటళ్ళు, అంతర్జాతీయ కార్యక్రమాలు నిర్వహించే వేదికల వద్ద గట్టి భద్రతను కల్పించాలన్నారు. పోటీ-దారుల కోసం సవివరమైన బుకింగ్ సిద్ధం చేయాలని పర్యాటక శాఖ అధికారులను ఆదేశించారు. కార్యక్రమాలు నిర్వహించే ప్రాంతాలను సుందరంగా తీర్చిదిద్దాలని జీహెచ్ఎంసి అధికారులను ఆదేశించారు. డీజీపి జితేందర్, ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జయేష్ రంజన్, ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చోంగ్తు, సమాచార పౌర సంబంధాల శాఖ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి, ఇతర అధికారులు ఈ కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.

## ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ అల్బనీస్

వరుసగా రెండోసారి ఎన్నిక..మోదీ అభినందన

సిడ్నీ : ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ అల్బనీస్ వరుసగా రెండో సారి విజయం సాధించారు. ప్రతినిధుల సభలోని 150 స్థానాలకు శనివారం ఎన్నికలు నిర్వహించారు. ఓట్ల లెక్కింపు క్రమంలో అధికార లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాల్లో విజయం సాధించి.. మెజార్టీ మార్కు (76) దాటేసింది. శనివారం నిర్వహించిన సార్వత్రిక ఎన్నికల్లో అల్బనీస్ నేతృత్వంలోని లేబర్ పార్టీ గెలుపొందింది. దీంతో 2004 తర్వాత వరుసగా అధికారంలోకి వచ్చిన తొలి ప్రధానిగా ఆయన రికార్డు సృష్టించారు. మరో మూడేళ్లపాటు పదవిలో కొనసాగనున్నారు. ఈ క్రమంలోనే ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఎన్నికల్లో ఓటమిని అంగీకరించారు. తాము సరిగ్గా రాణించలేదని, ఫలితాల్లో ఈ విషయం స్పష్టమైందని చెప్పారు. ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలు, ఇళ్ల కొరత, వడ్డీ రేట్లలో పెరుగుదల వంటి సమస్యలే ప్రధాన అంశాలుగా ఎన్నికలు సాగాయి. ఓటింగ్ అనంతరం.. అల్బనీస్ సర్కారే మరోసారి అధికారంలోకి వచ్చే అవకాశం ఉందనే అంచనాలు వెలువడ్డాయి. 2022 నుంచి ప్రధానిగా ఉన్న ఆయన.. మరో మూడేళ్లపాటు- ఆ పదవిలో కొనసాగనున్నారు. ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ప్రస్తుత సమయంలో.. ఆస్ట్రేలియన్లు ఆశావాదం, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారని తన విజయ ప్రసంగంలో అల్బనీస్ తెలిపారు. వరుసగా రెండోసారి విజయం సాధించిన అల్బనీస్‌కు భారత ప్రధాని నరేంద్ర మోదీ శుభాకాంక్షలు తెలిపారు. అఖండ విజయం సాధించి ఆస్ట్రేలియా ప్రధానిగా మరోసారి ఎన్నికైనందుకు అభినందనలు. ఈ తీర్పు మీ నాయకత్వంపై ప్రజల విశ్వాసాన్ని సూచిస్తోందన్నారు. ఇండో- పసిఫిక్‌లో శాంతి, స్థిరత్వం కోసం మన ప్రయత్నాలను ముందుకు తీసుకెళ్లేలా కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నానని ప్రధాని మోదీ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

## కొట్టక తిట్టక!

మొదటి పేజీ తరువాయి

ఉన్న వస్తువులతో సహా పాకిస్థాన్ నుంచి వచ్చే లేదా ఆ దేశం నుంచి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులపై వర్తిస్తుంది. ఈ క్రమంలో పాకిస్థాన్‌లో లేదా అక్కడి నుంచి ఎగుమతి చేయబడిన అన్ని వస్తువుల దిగుమతి లేదా రవాణా అన్నీ కూడా వెంటనే నిషేధించబడతాయి. ఈ నిషేధానికి మినహాయింపు కోసం భారత ప్రభుత్వం ముందస్తు అనుమతి అవసరమని వాణిజ్య మంత్రిత్వ శాఖ నోటిఫికేషన్‌లో పేర్కొంది. పహల్గాంలో పర్యాటకులపై ఉగ్రదాడితో దాయాదితో అన్ని రకాల దౌత్య సంబంధాలు తెంచుకుంటోన్న భాతర్ ఇలా మరో గట్టి షాకిచ్చింది. దేశ భద్రత, ప్రజా విధాన ప్రయోజనాల దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. పాకిస్థాన్ నుంచి మన దేశానికి రవాణా అయ్యే అన్ని ఉత్పత్తులకు ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది. పాకిస్థాన్‌లో ఉత్పత్తి అయ్యే లేదా ఆ దేశం నుంచి భారత్‌కు వచ్చే అన్నిరకాలా వస్తువుల ప్రత్యక్ష, పరోక్ష దిగుమతులపై నిషేధం విధిస్తున్నాం. అనుమతులు ఉన్న ఉత్పత్తులైనా, స్వేచ్ఛాయుత దిగుమతులైనా సరే పాక్ నుంచి ఎలాంటి వస్తువులను అనుమతించబోం. ఈ నిషేధం తక్షణమే అమల్లోకి వస్తుంది. తదుపరి ఉత్తర్వులు వెలువడే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయి. ఈ నిషేధం నుంచి ఏవైనా మినహాయింపులు కావాలంటే.. భారత ప్రభుత్వం నుంచి ముందస్తు అనుమతి తప్పనిసరని వాణిజ్య మంత్రిత్వ శాఖ తమ నోటిఫికేషన్‌లో వెల్లడించింది. భారత్-పాకిస్థాన్ మధ్య వాణిజ్యానికి ఉన్న ఏకైక రవాణా మార్గం అటారీ-వాఘా సరిహద్దు. ఇప్పటికే దాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే. ఇక, 2019లో పుల్వామా దాడి తర్వాత నుంచి దాయాది నుంచి మనం చాలావరకు దిగుమతులు తగ్గించుకున్నాం. పాక్ ఉత్పత్తులపై కేంద్రం 200శాతం సుంకం విధించింది. కొన్ని రకాల ఫార్మా ఉత్పత్తులు, పండ్లు, నూనెగింజల వంటి వాటిని మాత్రమే దాయాది నుంచి దిగుమతి చేసుకుంటున్నాం. పాక్‌లోని కొన్ని పరిశ్రమలు భారత్‌కు చేసే ఎగుమతులపైనే ఆర్థికంగా ఆధారపడుతున్నాయి. ఆర్గానిక్ కెమికల్స్, ప్లాస్టిక్స్, విలువైన లోహ సమ్మేళనాలు, మినరల్ ఫ్యుయల్స్, నూనె ఉత్పత్తులు, కొన్ని రకాల పిండి పదార్థాలు, బంక, ఎంజైమ్స్, వర్ణ ద్రవ్యాలు, మసాలా దినుసులు వంటివి దిగుమతి చేసుకునే వస్తువుల్లో ఉన్నాయి. ఇప్పుడు భారత్ వాటిపై నిషేధం విధించడంతో పాక్‌లో ఆయా రంగాల పరిశ్రమలు కుదేలయ్యే అవకాశం ఉంది. మరోవైపు, పాకిస్తాన్‌తో సముద్ర రవాణా మార్గాలను భారత్ మూసివేసింది. ఆ దేశ జెండాతో ఉన్న ఓడలు భారత పోర్టుల్లోకి రాకుండా కేంద్రం నిషేధం విధించింది. భారత ఓడలు కూడా పాక్ పోర్టుల్లోకి వెళ్లకూడదని స్పష్టం చేసింది. ఇప్పటికే పాక్ విమానాలకు మన గగనతలాన్ని మూసివేసిన సంగతి తెలిసిందే.

## మానవాళి మనుగడకు ఉగ్రవాదం ప్రమాదకరం

మొదటి పేజీ తరువాయి

పహల్గాం దాడి నేపథ్యంలో సీమాంతర ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా మద్దతు పలికింది. అందుకు ఆ దేశానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఉగ్రవాదులు, వారికి మద్దతు ఇచ్చేవారిపై కఠినమైన, నిర్ణయాత్మక చర్యలు తీసుకోవడానికి మేం కట్టుబడి ఉన్నాం అని మోదీ పునరుద్ఘాటించారు. ఇటీవల బిహార్‌లో జరిగిన కార్యక్రమంలోనూ మోదీ పహ ల్గాం దాడి గురించి ప్రస్తావిస్తూ గట్టి హెచ్చరికలు చేసిన సంగతి తెలిసిందే. పహల్గాం ఉగ్రదాడి వెనక ఉన్నవారు. కుట్రలో భాగమైన వారికి ఊహకందని రీతిలో శిక్ష విధిస్తాం. ప్రతి ఉగ్రవాదిని గుర్తించి, ట్రాక్ చేసి, శిక్షిస్తామని యావత్ భారతీయులకు హామీ ఇస్తున్నా అని అన్నారు. ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన బైసరన్‌లో ముష్కరులు మారణహోమానికి పాల్పడిన సంగతి తెలిసిందే. సైనిక దుస్తుల్లో వచ్చినవారు పర్యాటకులను చుట్టుముట్టి అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 25 మంది పర్యాటకులు, ఓ కశ్మీరీ యువకుడు ప్రాణాలు కోల్పోయారు. ఈ సంఘటన ప్రపంచ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. ఈ నేపథ్యంలోనే భారత ప్రభుత్వం .. ఉగ్రవాదులకు, ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పే దిశలో చర్యలు మొదలెట్టింది. సరిహద్దుల దగ్గర యుద్ధ వాతావరణం నెలకొంది. ప్రధాని నరేంద్ర మోదీ ఉగ్రవాదం గురించి తరచుగా స్పందిస్తూనే ఉన్నారు. శనివారం కూడా ప్రధాని మోదీ ఉగ్రవాదంపై మాట్లాడారు. ఉగ్రవాదులపై .. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అంగోలా ప్రెసిడెంట్ జావో లూరెన్కో రాక సందర్భంగా ఆయనతో ఢిల్లీలో ఉమ్మడి ప్రెస్ కాన్ఫిరెన్స్ జరిగింది. ఈ ప్రెస్ కాన్ఫిరెన్స్ సందర్భంగా ప్రధాని మోదీ మాట్లాడుతూ.. దాదాపు రెండు దేశాలు 40 ఏళ్లుగా భాగస్వామ్యంలో కలిసి ముందుకు నడుస్తున్నాయి. అంగోలా స్వాతంత్య్రం కోసం పోరాడుతున్నపుడు.. ఇండియా నమ్మకం, స్నేహంతో అండగా నిలిచింది. ఆఫ్రికన్ దేశాల నుంచి మాకు గత పదేళ్లు ఎంతో వేగవంతమైన సహకారం అందింది. వ్యాపారం 100 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఎనిమిది దేశాల్లో ఒకేషనల్ -ట్రైనింగ్ సెంటర్లను తెరిచాము. ఓ ఐదు దేశాల్లో డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నిర్మాణంలో సహకరిస్తున్నాం.. ఆఫ్రికాలో 17 కొత్త ఎంబసీలను తెరిచామని అన్నారు.

## రహదారుల అభివృద్ధితోనే పెట్టుబడులు సాధ్యం

మొదటి పేజీ తరువాయి

ప్రారంభోత్సవం, శంకుస్థాపన కార్యక్రమాలు జరగనున్నాయి. నితిన్ గడ్కారీ అదిలాబాద్, హైదరాబాద్‌లో నిర్వహించనున్న కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. ఈ ప్రాజెక్టుల ద్వారా తెలంగాణలో మౌలిక వసతుల అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని అన్నారు. రహదారుల అనుసంధానం అన్నింటికంటే ముఖ్యమైనదని చెప్పారు. వాజ్ పేయి హయాంలో స్వర్ణ చతుర్భుజి పథకాన్ని తెచ్చారని, రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్లు ఖర్చు ఎందుకని ఆనాడు కొందరు విమర్శించారని అన్నారు. మోడీ ప్రభుత్వం వచ్చాక రహదారుల నిర్మాణాన్ని వేగవంతం చేసిందని, కనెక్టివిటీ- కోసం మోడీ ప్రభుత్వం ఎక్కువ నిధులు ఖర్చుపెడుతోందని పేర్కొన్నారు. పెట్టుబడులు వచ్చే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రహదారులు నిర్మిస్తున్నామని చెప్పారు. హైదరాబాద్- శ్రీశైలం మధ్య ప్రయాణ సమయం తగ్గించేలా రోడ్డు నిర్మాణం జరుగుతుందని తెలియజేశారు. హైదరాబాద్- విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారికి యత్నిస్తున్నామని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల అభివృద్ధి కోసం లక్షల కోట్లు ఖర్చు చేస్తున్నారని కిషన్ రెడ్డి తెలిపారు. గత 10 సంవత్సరాలలో జాతీయ రహదారుల నిర్మాణం వేగంగా సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే, అన్ని రాష్ట్రాలరాజధానులను జాతీయ రహదారులతో అనుసంధానం చేయడానికి కేంద్రం కృషి చేస్తున్నది. ఈ నిర్మాణం వెనుక ఉన్న ముఖ్యమైన అంశం తెలంగాణలో జాతీయ రహదారుల విస్తరణ. 2014 వరకు రాష్ట్రంలో 2,500 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం 5,200 కిలోమీటర్ల జాతీయ రహదారులు ఉన్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. ఈ విస్తరణ తెలంగాణలోని 32 జిల్లా కేంద్రాల గుండా జాతీయ రహదారుల అనుసంధానానికి తోడ్పడిందని అన్నారు. హైదరాబాద్-శ్రీశైలం రోడ్డు నిర్మాణం కోసం ప్రత్యేక చర్యలు తీసుకోవడం ద్వారా ప్రయాణానికి సంబంధించిన దూరం తగ్గించబడుతుంది. దీనితో పాటు-, హైదరాబాద్-విజయవాడ మధ్య జాతీయ రహదారికి 6 లేన్‌ల నిర్మాణం కూడా జరుగుతుందని ఆయన చెప్పారు. జాతీయ రహదారుల నిర్మాణం జరుగుతున్న ప్రాంతాల్లో కొన్ని చోట్ల భూ సేకరణ సమస్యలు తలెత్తుతున్నాయి. భూ సేకరణ ఆలస్యం అయితే, నిర్మాణం కూడా ఆలస్యం అవుతుందని కిషన్ రెడ్డి తెలిపారు. ఎంత త్వరగా భూమి సేకరించబడితే, అంత త్వరగా రహదారుల నిర్మాణం పూర్తి అవుతుందని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వేలాదిమంది కోట్లతో వందల కిలోమీటర్ల రోడ్ల నిర్మాణం జరుగుతుంది. తెలంగాణకు సంబంధించి 5 ప్రధాన కారిడార్ల నిర్మాణానికి లక్ష కోట్ల రూపాయలు ఖర్చు అవుతాయని కిషన్ రెడ్డి తెలిపారు.

## పారదర్శకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం

మొదటి పేజీ తరువాయి

శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్స్‌లో శిక్షణ పొందిన అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శనివారం సర్టిఫికెట్లు అందజేశారు. హౌసింగ్ కార్పొరేషన్‌లో 350 మంది ఔట్ సోర్సింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లను తెలంగాణ ప్రభుత్వం నియమించింది. హౌసింగ్ అసిస్టెంట్ ఇంజనీర్లకు ఆరు రోజులపాటు అధికారులు శిక్షణ ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న అసిస్టెంట్ ఇంజనీర్లకు సర్టిఫికెట్లు- అందజేశారు. అలాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్-2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులుగా పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించింది. పదోన్నతులు పొందిన ఉద్యోగులకు సర్టిఫికెట్లను మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అందజేశారు. ఈ సందరభంగా మంత్రి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లలో ఎక్కడ అవినీతి జరిగినా సహించేది లేదన్నారు. అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు సక్సెస్ కావాలంటే యువ ఇంజనీర్ల పాత్ర కీలకమన్నారు. ఇందిరమ్మ ఇండ్లకోసం శిక్షణ పూర్తిచేసుకున్న 390 మందియువ అసిస్టెంట్ ఇంజనీర్లంతా ఇందుకు కృషి చేయాలని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తలా? ఇతర పార్టీలా అన్ని పార్టీల వారికి.. అర్హులైన పేదలకే ఇండ్లు ఇవ్వాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లు పేదవారికి అందాలంటే అది పేద కుటుంబాల నుంచి వచ్చిన యువ ఇంజనీర్లకే తెలుసన్నారు. ఎవరూ ప్రలోభాలు పెట్టినా డబ్బుకు ఆశపడొద్దని హెచ్చరించారు. 600 చదరపు మీటర్లు లోపే ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని.. ఎక్కు జాగలో ఇళ్లు కడితే తర్వాత వచ్చే డబ్బులు ఇవ్వబోమన్నారు. మొత్తం నాలుగు దశల్లో నిధులు విడుదల అవుతుందన్నారు పొంగులేటి. గ్రౌండ్ లెవల్ లో ప్రతి ఇంటిని పరిశీలించే బాధ్యత యువ ఇంజనీర్లదేనన్నారు. ప్రతి సోమవారం అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల నిధులు రిలీజ్ చేస్తామన్నారు. డబ్బులు రిలీజ్ చేశాక ప్రతి ఇంటిని పరిశీలిస్తామని చెప్పారు.

## రైతులను విస్మరించిన కాంగ్రెస్

మొదటి పేజీ తరువాయి

ప్రజలకు కూడా తెలిసిపోయిందని అన్నారు. రైతుల్ని ఆత్మగౌరవంతో బతికేలా చేయాల్సిన ప్రభుత్వం దాన్ని విస్మరించి ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులను కల్పిస్తోందని ఆరోపించారు. రాష్ట్రంలో 70 శాతం మంది ప్రజలు వ్యవసాయంపై ఆధార పడ్డారు. అది ప్రమాదం అంచున ఉంది. వ్యవసాయాన్ని కాపాడు కోవడం ద్వారా తెలంగాణ సమాజాన్ని కాపాడాలనే లక్ష్యంతో కెసిఆర్ అనేక కార్యక్రమాలు నిర్వహించారని అన్నారు. రైతు ఆత్మగౌరవంతో బతికేందుకు కావాల్సిన అన్ని రకాల నిర్ణయాలు తీసుకున్నారు. రుణమాఫీ, గిట్టుబాటు ధర, పంటలకు బీమాపై బిఆర్ఎస్ అనేక చర్యలు తీసుకోగా ఇప్పుడు ప్రచారాలతో కాంగ్రెస్ కాలం గడుపుతోందని అన్నారు. పంటకు మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేస్తే రైతులు ఆత్మగౌరవంతో బతుకుతారని,కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని విస్మరించాయని అన్నారు. విద్యార్థులు, నిరుద్యోగులు, మహిళలు, ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా కూడా తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, వారి సమస్యలను బిఆర్ఎస్ మాత్రమే పరిష్కరిస్తుందిన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యానికి వేలమంది రైతులు, విద్యార్థులు బలయ్యారని అన్నారు.

## పునరుజ్జీవన దిశగా ప్రాణహిత-చేవెళ్ల

మొదటి పేజీ తరువాయి

కేసీఆర్ దీనిని 3.5 టీ-ఎంసీలకు పెంచారని షబ్బీర్ అలీ వివరించారు. ఇది వల్ల 9 గ్రామాలు , తండాలు ముంపుకు గురవుతాయని స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఇటీ-వల జరిగిన సమీక్షలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి సైతం అభ్యంతరాలు తెలిపారని వెల్లడించిన షబ్బీర్ అలీ, త్వరలో పాత డిజైన్ ప్రకారమే పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రాజెక్టు పురోగతిలో భాగంగా ప్రభుత్వంస్థాయిలో భూసేకరణకు రూ. 23.15 కోట్ల నిధులు విడుదల చేయబడ్డాయని షబ్బీర్ అలీ తెలిపారు. దీంట్లో భాగంగా మొదటి విడతగా 316 ఎకరాల భూసేకరణను చేపట్టనున్నట్లు-, మొత్తం 619 మంది రైతులకు పరిహారం చెల్లించే ప్రక్రియ ప్రారంభం అయిందని పేర్కొన్నారు. తిమ్మక్‌పల్లి వద్ద 1.4 టీ-ఎంసీల పనులు వారం రోజుల్లో ప్రారంభిస్తామని, వెంటనే రెండో విడత భూసేకరణ ప్రారంభమవుతుందన్నారు. మొత్తం ప్రణాళిక ప్రకారం కామారెడ్డి నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు సాగునీరు అందించాలన్నదే లక్ష్యమని స్పష్టం చేశారు.

## పత్తి కొనుగోళ్లలో రూ.3వేల కోట్ల స్కాం

మొదటి పేజీ తరువాయి

కొనుగోలు చేసి... బ్రోకర్లు రూ.7 వేలకు పైగా దండుకున్నారని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపించారు.పత్తి కొనుగోళ్ల వ్యవహారాన్ని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పెద్ది సుదర్శన్ రెడ్డి కోరారు. సీసీఐ, మార్కెటింగ్ అధికారులు పత్తి రైతులను మోసం చేశారని ఆరోపించారు. పత్తి కొనుగోళ్లను సీసీఐ ఆలస్యం చేయటంతోనే.. రైతులు నష్టపోయారని చెప్పారు. కేవలం 20శాతం మంది రైతులే సీసీఐకు పంటను అమ్ముకున్నారని అన్నారు. మిగిలిన పంటను కాంగ్రెస్ నేతలు సిండికేట్‌గా ఏర్పడి.. సీసీఐకు అమ్ముకున్నారని ఆరోపణలు చేశారు. దీపావళి సందర్భంగా.. హైదరాబాద్‌లోని ఓ హోటల్లో సీసీఐ అధికారులు, ట్రేడర్ల మధ్య జరిగిన రహస్య సమావేశంలో ఈ కుంభకోణానికి బీజం పడిందని పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోపణలు చేశారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యేలు,మంత్రులపై సీఎం రేవంత్ మరోమారు సీరియస్?

మొదటి పేజీ తరువాయి

మౌనంగా ఉండట మేంటని సీఎం ఫైర్ అయ్యారు.

**ప్రభుత్వం చేసే మంచి పనుల్ని ప్రజల్లోకి తీసుకెళ్లలేక పోతున్నారని ఆగ్రహం?**

ప్రభుత్వం చేపడుతున్న మంచి పనులను క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలమవుతున్నారని ఎమ్యెల్యేలపై ఆగ్రహంవ్యక్తం చేశారు. ప్రతి విషయాన్నే తానే మీడియా ద్వారా మాట్లాడటం మంచిది కాదని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. నియోజవర్గాల్లో సమస్యలను తెలుసుకోవాలని.. కొంతమంది ఎమ్యెల్యే లు హైదరాబాద్ వచ్చి ఎంజాయ్ చేస్తున్నారని ఎమ్మెల్యేల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారట సీఎం రేవంత్ రెడ్డి

**ఎవరేం చేస్తున్నారో? తెలుసని, తమని కాదన్నట్లుంటే ఏంచేయాలో తెలుసు?**

కొందరు మంత్రుల వారి శాఖలపై ఆరోపణలు వచ్చినా కూడా స్పందించకపోవడమేంటని సీఎం నిలదీశారట. అలాగే చాలామంది ఎమ్మెల్యేలు హైదరాబాదులోనే మకాం వేసి టైం పాస్ చేస్తున్నారట. అలా టైంపాస్ చేసేవారికి రాబోయే ఎన్నికల్లో టికెట్ కష్టమేనని పార్టీ శ్రేణులు అంటున్నారు. అయినా కూడా చాలామంది పద్ధతి మార్చుకోకపోవడంతో పార్టీకి ఇప్పటికే చాలా డ్యామేజ్ అయిందని ముఖ్యమంత్రి అంటున్నారు. బీఆర్ఎస్, బీజేపీతో పోలిస్తే కాంగ్రెస్ సోషల్ మీడియాలో చాలా వెనుక బడి ఉందన్నారు. ఇక నుంచి అవసరాన్ని బట్టి అందరూ మాట్లాడాల్సిందేనని సీఎం ఆదేశించారట. ఎవరేంచేస్తున్నారో? తనకితెలుసని,తమని కాదన్నట్లుగా ఎవరైనా ఉంటే వారిని ఏం చేయాలో కూడా తెలుసని సీఎం వార్నింగ్ ఇచ్చినట్లు చెబుతున్నారు.

## తెలంగాణలో మూడ్రోజులు వర్షాలు

మొదటి పేజీ తరువాయి

దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40నుంచి 50కిలోమీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీ-వల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది.

printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUB-LICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

NEELAGIRI VARTHA TELUGU DAILY neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

తెలుగు దిన పత్రిక

మన కోసం మన వార్త

తెలంగాణ ఉమ్మడి జిల్లాలు

ఆదివారం 4-5-2025





## ఉర్దూ మీడియం పాఠశాలల్లో ఉర్దూ ఉపాధ్యాయులనే నియమించాలి



మార్కాపురం నీలగిరి వార్త మే శనివారం 03 ప్రతినిధి తిప్పన బోయిన మల్లికార్జున

మార్కాపురం విచ్చేసిన ఎమ్మెల్సీ మరియు రాష్ట్ర మైనారిటీ వ్యవహారాల ఇన్చార్జ్ అయిన ఎం. ఏ. షరీఫ్ ను శనివారం రాష్ట్ర ఉర్దూ ఉపాధ్యాయ సంఘం ( రూట ) నాయకులు కలిసి ప్రస్తుతం జరుగుతున్న రేషనలైజేషన్ ప్రక్రియలో ఉర్దూ ఉపాధ్యాయులు మరియు ఉర్దూ స్కూల్ ల సమస్యలపై విన్నవించుకున్నారు. ఉర్దూ మీడియం పాఠశాలల్లో కేవలం ఉర్దూ ఉపాధ్యాయులే ఉండాలని కోరారు. ఉర్దూ మీడియం స్కూల్ లలో తెలుగు ఎస్జీటీ అవసరం లేదు. ఉర్దూ మీడియం ప్రాథమికోన్నత పాఠశాలల్లో కూడా ఉర్దూ ఎస్ జి టి మాత్రమే కొనసాగించాలి. 6,7,8 తరగతులకు కోసం ఉర్దూ మీడియం స్కూల్ అసిస్టెంట్స్ ను నియమించాలి. ఉర్దూ సెక్షన్ లాంగ్వేజ్ పోస్టులు యధావిధిగా కొనసాగించాలి. ఇంగ్లీష్ మీడియం హైస్కూల్స్ లో ఉర్దూ ఎస్ ఏ పోస్టులు కొన్ని చోటా సర్ ప్లస్ గా చూపించారు. ఉర్దూ ఎస్ ఏ పోస్టులు యధావిధిగా కొనసాగాలి. ఉర్దూ స్కూల్ ల మరియు ఉర్దూ పోస్టులకు సంబంధించిన క్యాడర్ స్ట్రెంత్ ఏర్పాటు చేయడంలో ఉర్దూ డి.ఐ సహకారంతో, వారి సలహాలు సూచనలతో ముందుకు సాగాలి. ప్రకాశం జిల్లాలోని ఉర్దూ పోస్టులు రేషనలైజేషన్ లో తొలగిపోకుండా సర్ ప్లస్ నుంచి ఉర్దూ పోస్టులను కాపాడాలని కోరారు. పై సమస్యలన్నింటిపై ఎంఏ షరీఫ్ సానుకూలంగా స్పందించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రూట జిల్లా అధ్యక్షులు షేక్ అన్వర్ భాషా , అష్రాఫ్ అలి, ఉర్దూ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు పి వహీద్ ఖాన్ పాల్గొని వినతి పత్రం సమర్పించారు.

## సరైన వైద్యం అందక నిండు గర్భిణీ మృతి

**- తాండూరు ఎంసీహెచ్‌లో ఘటన**

**- వైద్యుల నిర్లక్ష్యమే గర్భిణీ మృతి అని కుటుంబ సభ్యుల ఆందోళన**





తాండూరు / మే : సరైన వైద్యం అందక నిండు గర్భిణీ మృతి చెందిన సంఘటన తాండూరు లోని మాతా శిశు ఆసుపత్రిలో జరిగింది. వెలుగులోకి వచ్చింది. శనివారం పెద్దేముల్ మండలం పాషాపూర్ తాండాకు చెందిన నిండు గర్భిణీ సుమిత్రా బాయిని మాతా శిశువు ఆసుపత్రికి భర్త జైసింగ్ తీసుకొనివచ్చారు. ఇప్పటికీ సుమిత్రబాయి,జైసింగ్ లకు ముగ్గురు పిల్లలు ఉన్నారు. నాలుగో సారి సుమిత్రాబాయి 8నెలల గర్భిణిగా ఉంది. శనివారం ఉదయం ఆమెను కుటుంభీకులు తాండూరులో ని హైదరాబాద్ రోడ్డు మార్గంలోని మతా శిశు ఆసుపత్రికి తీసుకవచ్చారు. రాగానే సరైన వైద్యం అందించక పోవడంతో అపారక స్థితి లోకి వెళ్ళింది. ఉదయం 6 గంటలకు తీసుకవస్తే 7:30 గంటలకు వైద్యులు స్పందించి ప్రసవం కోసం తీసుకవెళ్లారని భర్త జైసింగ్ తెలిపారు. లోపలికి వెళ్లిన కాసేపటికే సుమిత్రా బాయి మృతి చెందినట్లు వైద్యులు తెలిపారని అన్నారు. సుమిత్రా బాయికి చికిత్స అందించడంలో డాక్టర్లు నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. ఈ కారణంగానే మృతి చెందిందని అన్నారు. కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే తల్లీ, కడుపులో శిశువు చనిపోయారని ఆరోపించారు. గర్భిణీ స్త్రీ మృతి చెందడంతో కుటుంబంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. వైద్యం కోసం వస్తే తల్లీ, కడుపులో శిశువు ను కాపాడలేకపోయారని వాపోయారు. ప్రభుత్వ ఆసుపత్రి ల్లో పేదలకు సరైన వైద్యం అందడం లేదని ఆరోపించారు.

**రక్తం సరిగా లేకనే చనిపోయింది : డాక్టర్ రవిశంకర్, జిల్లా ఆసుపత్రి సూపరిండెంట్**

ఆసుపత్రికి వచ్చిన సుమిత్రా బాయికి రక్తం తక్కువగా ఉందని అన్నారు. 12.5 రక్తం ఉండాల్సి ఉండగా కేవలం 1.5 మాత్రమే ఉందన్నారు. రాగానే వైద్యం ప్రారంభించినప్పటికి లాభం లేకపోయిందని అన్నారు. ఊపిరి తీసుకోవడంలో ఇబ్బందులు ఎదురైనా కూడా సీపీఆర్ చేస్తూ వైద్యం అందించడం జరిగిందని అంతలోనే సుమిత్రా బాయి ప్రాణాలు కోల్పోయిందని వివరించారు. వైద్యం అందించడంలో నిర్లక్ష్యం చేయలేదని తెలిపారు.

## శ్రీ నగరేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తా

తాండూరు / మే 3 :



శ్రీ నగరేశ్వర దేవాలయ అభివృద్ధికి కృషి చేస్తానని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అన్నారు. శనివారం తాండూరు పట్టణంలోని శ్రీ నగరేశ్వర దేవాలయ నూతన చైర్మన్ దాదాపురం సతీష్ కుమార్, పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. దేవాలయ చైర్మన్, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ కల్వ సుజాత , తాండూరు మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ లు స్వప్న పరిమల్, కొత్రిక విజయ లక్ష్మి, తాండూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి, బద్రిశ్వర్ దేవాలయ చైర్మన్ పటేల్ కిరణ్, ప్రజాప్రతినిధులు ఖడ్గం వీరేందర్ , చెన్నారం అనిల్, వివిధ దేవాలయ చైర్మన్ లు, సభ్యులు, నాయకులు ఉన్నారు.



## వైభవంగా శ్రీ గోవింద క్షేత్రం నూతన దేవాలయ ప్రతిష్ఠామహోత్సవం

**ఈ నెల రెండోతేదీ నుంచి 8 వ తేదీ వరకు**

**మహోత్సవ కార్యక్రమాలు**

**మూడోతేదీసాయంత్రం వైభవోపేతంగా**

**నిర్వహించిన విగ్రహప్రతిష్ఠ**

**శ్రీ త్రిదండిరామచంద్ర జీయర్ స్వామి**

**పర్యవేక్షణలోకార్యక్రమాలనిర్వహణ**



చెన్నూరి అన్వేషి , ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త

అబ్దుల్లాపూర్ మెట్ మండలం మునగనూరు శ్రీ రామానుజ నగర్ కాలనీలోని శ్రీ గోవింద క్షేత్రంలో నూతన దేవాలయ ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం నాడు సాయంత్రం శోభా యాత్రతో ప్రారంభమైంది. శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవాలయ నిర్మాణం శోభాయమానం గా జరిగింది.శ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామి వారి మంగళా శాసనములతో శ్రీ త్రిదండి శ్రీరామచంద్ర జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఈ క్షేత్రం రూపుదిద్దుకుంది. ఈ నెల రెండో తేదీ నుంచి 8 వ తేదీ వరకు మహోత్సవ కార్యక్రమాలు నిర్వహించ బడతాయని నిర్వాహకులు తెలియ జేశారు. పూర్తి కార్యక్రమ వివరాలు క్షేత్రసమన్వయకర్తలు పీవీ నరసింహారావు, నారాయణప్రసాద్ అసావా, శ్రీమతిరమేష్ ప్రతిభ మీడియా ప్రతినిధులకు వివరించారు.

సాయం సమయంలో వరుణుడి కటాక్షంతో ఏర్పడిన చక్కని చల్లని వాతావరణంలో శోభాయాత్ర మునగనూరు ప్రధాన వీధుల్లో సాగి మళ్ళీ దేవాలయానికి చేరింది. దేవాలయంలో ఉత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉన్నాయి. దేవాలయం నుంచి కాలనీ ఆర్చ్ వరకు విద్యుత్ దీపాలంకరణ చేశారు. 3 వతేదీ సాయంత్రం శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారి విగ్రహప్రతిష్టా మహోత్సవం ఋత్వికుల వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా నిర్వహించబడింది అనేక మంది భక్తులు భక్తి ప్రవత్తుల తో కార్యక్రమాన్ని తిలకించారు.





## నేడు మైసూర్ పులి “ టిప్పు సుల్తాన్ “ వర్ధంతి

**టిప్పుసుల్తాన్ మరణంలోను విజయం**

**సాధించిన పులి**

**టిప్పుసుల్తాన్ అద్భుతమైన క్రూరత్వాన్ని**

**ప్రదర్శించగలడు.**

బ్యూరో ఇంచార్జీ (కంచర్ల నాగేశ్వరరావు గౌడ్) : నీలగిరి వార్త

ఇటీవల భారతదేశంలో ఉన్న రాజకీయ వాతావరణం చాలా దారుణంగా ఉంది.టిప్పు సుల్తాన్ గురించి మాట్లాడటం చాలా కష్టం.టిప్పు సుల్తాన్ గురించి మాట్లాడటం కొంతమందికి కోపం తెప్పిస్తుంది.బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆయన చేసిన రాజీలేని పోరాటాన్ని కీర్తించదగినదిగా భావించే వారిలో ఆయన పట్ల తీవ్ర ద్వేషం కూడా ఉంది.కానీ,తన మెజారిటీ హిందూ ప్రజలను విశ్వాసం మరియు విశ్వాసం ఆధారంగా హింసించే అణచివేత ముస్లిం పాలకుడుగా ఆయనను చూసే వారిలో కూడా ఆయన తీవ్ర ద్వేషాన్ని రేకెత్తిస్తాడు.బ్రిటిష్ వారి పక్షాన ఉన్నవారి పట్ల టిప్పు తీవ్రంగా వ్యవహరించడం, సామూహిక మతమార్పిడులు లేదా ముస్లిమేతరుల ఉరిశిక్షల గురించి ఆయన గొప్పగా చెప్పుకోవడం వంటివి అతని ఆధునిక వ్యతిరేకులు తరచుగా రుజువుగా పేర్కొంటారు.కానీ అతని గురించి నిజం ఎక్కడో మధ్యలో ఉంది.టిప్పు అద్భుతమైన కరుణ మరియు దాతృత్వాన్ని చూపించగలడు,కానీ అతను అంతే అద్భుతమైన క్రూరత్వాన్ని ప్రదర్శించగలడు.

ముఖ్యంగా అతను తన సొంతమని భావించని వారి పై కానీ ఈ చర్చను పక్కన పెడితే,మైసూర్ పులి కాగితపు పులి కాదు.అది కాటు వేయగలదు,గోళ్లు కోయగలదు,ఏడు సముద్రాల అవతల నుండి వచ్చిన సింహాన్ని,బ్రిటిష్ వారిని దారుణంగా చీల్చగలదు. టిప్పు సుల్తాన్ జీవిత వివరాల్లోకెళ్తే...



టిప్పు సుల్తాన్‌హో డిసెంబర్ 1751న బెంగుళూరుకు ఉత్తరాన 33 కిమీ(21 మైళ్ళు) దూరంలో ఉన్న నేటి బెంగుళూరు రూరల్ జిల్లాలోని దేవనహల్లిలో జన్మించాడు.టిప్పు సుల్తాన్ ఫ్రెంచ్ అధికారుల వద్ద యుద్ధ విద్యలు నేర్చుకున్నాడు.15 సంవత్సరాల వయసులో,అతను తన తండ్రితో కలిసి మలబార్పై దాడి చేశాడు.తండ్రి మరణించిన తర్వాత టిప్పు సుల్తాన్ మైసూర్ యొక్క పాలకుడిగా నియమించబడ్డాడు.టిప్పు సుల్తాన్ మైసూర్ సుల్తానేట్ యొక్క ఒక శక్తివంతమైన మరియు ప్రసిద్ధ పాలకుడు.ఆయన తన సైనిక విజయాలు మరియు ఆధునీకరణ ప్రయత్నాలకు బాగా గుర్తుండిపోయాడు.బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో ఆంగ్లో-మైసూర్ యుద్ధాలలో అతని పోరాటం చాలా ప్రసిద్ధం.టిప్పు సుల్తాన్ బ్రిటిష్ ఈస్ట్ ఇండియా కంపెనీతో నాలుగు యుద్ధాలు (ఆంగ్లో-మైసూర్ యుద్ధాలు) చేశాడు.మొదట ఆయన వ్యతిరేకతతో,యుద్ధంలో విజయం సాధించాడు.అయితే,తర్వాతి యుద్ధాలలో బ్రిటిష్ వారు గెలిచారు.టిప్పు సుల్తాన్ రాకెట్ ఆర్టిలరీని ఉపయోగించడంలో ఒక నూతనతను తీసుకువచ్చాడు.అతను రాకెట్లను యుద్ధంలో ఉపయోగించాడు,ఇది బ్రిటిష్ వారిని ఆశ్చర్యపరిచింది.టిప్పు సుల్తాన్ సైనిక వ్యూహాలలో నైపుణ్యం పొందాడు.అతను తన సైన్యానికి ఫ్రెంచ్ శిక్షణను అందించాడు మరియు అతడు ఆధునిక ఆయుధాలను ఉపయోగించాడు.టిప్పు సుల్తాన్ తన పరిపాలనలో అనేక మార్పులు చేశాడు.అతను కొత్త క్యాలెండర్ మరియు కొత్త నాణేల వ్యవస్థను ప్రవేశపెట్టాడు.టిప్పు సుల్తాన్ తన రాజ్యాన్ని ఆధునీకరించడానికి ప్రయత్నించాడు.అతను ఫ్రెంచ్ అధికారులతో కలసి సైనిక వ్యూహాలను నేర్చుకున్నాడు.టిప్పు సుల్తాన్ తన సైన్యంలో వివిధ రకాల సైనికులను కలిగి ఉన్నాడు,ఇందులో మరాఠాలు,రాజపుత్రులు మరియు ముస్లింలు ఉన్నారు.అతను మతాల మధ్య భేదం చూపకుండా అందరికీ సమానంగా వ్యవహరించాడు.1799 మే 4న గడియారం ఒకటి కొట్టినప్పుడు ఆ రోజు చాలా వేడిగా ఉంది.క్షణక్షణానికి,76 మంది రెడ్‌కోట్‌లు నాలుగు అడుగుల లోతు కావేరిని దాటి, 73వ మరియు 74వ రెజిమెంట్ ఆఫ్ ఫుట్ స్తంభాలను అనుసరించి,శ్రీరంగపట్నం కోటలోకి దూసుకెళ్లారు.దాడి చేసిన వారు పశ్చిమ వైపు గోడను ఎక్కి,ఒక గర్జన ద్వారా కోటలోకి ప్రవేశించడానికి కేవలం 16 నిమిషాలు పట్టింది,దాని రక్షకులను ఆశ్చర్యపరిచింది.దాదాపుహొరెండు గంటల తర్వాత,కోట కూలిపోయింది.దాని అత్యంత ప్రసిద్ధ రక్షకుడు తన 8,000 మంది సహచరులతో పాటు అనేక తుపాకులు మరియు కత్తి గాయాలతో పడిపోయాడు.దీంతో ‘మైసూర్ టైగర్’ టిప్పు సుల్తాన్ గౌరవంతో కూడిన మరణంతోనూ విజయం సాధించారు.


## ప్రాణహిత చేవెళ్ల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రాణహిత చేవెళ్ల ఆర్డబ్ల్యూఎస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్.

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ నా జీవితకాలపు చిరకాల కోరిక ప్రాణహిత చేవెళ్ల (కాళేశ్వరం ) నా చివరి శ్వాస వరకు పోరాటం చేసైన దాన్ని పూర్తి చేస్తా. కామారెడ్డి రైతులకు శాశ్వత సాగు నీటి పరిష్కారం చూపిస్తాను.కామారెడ్డి రైతుల కళ్ళల్లో ఆనందం చూసిన తర్వాతే నేను కన్నుమూస్త. 23 కోట్ల రూపాయలు మంజూరు చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి మరియు వెంటనే నిధులు మంజూరు చేసిన ఫైనాన్స్ మినిస్టర్ బట్టి విక్రమార్క కి ప్రత్యేక ధన్యవాదాలు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను కాళేశ్వరం గా మార్చి దాన్ని పూర్తిగానే రద్దు చేయాలని కుట్ర పన్నింది దాన్ని లిఫ్ట్ ఇరిగేషన్ గా మార్చింది. దీని ద్వారా పేద రైతుల 3.5 టీఎంసీ నీటి పరిధి తో వందల ఎకరాల భూములు కోల్పోవాల్సి వస్తుంది.

10 సంవత్సరాల టిఆర్ఎస్ ప్రభుత్వం లో 10 కోట్లు కూడా మంజూరు చేయలేదు.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే తిరిగి పాత డిజైన్ ప్రకారమే ముందుకు వెళుతున్నము దీని ద్వారా 2.8 టీఎంసీ సాగునీరు అందుతుంది. పాత డిజైన్ ప్రకారం రైతులు కూడా భూములు ఇవ్వడానికి ముందుకు వచ్చారు.ప్రాణహిత చేవెళ్ల ,(కాళేశ్వరం) పనులు భూ సేకరణ మరియు ఇతరత్రా ఇబ్బందులను త్వరగా సమీక్షించి పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇప్పటివరకు 80% వరకు నష్టపరిహారం అందించడం జరిగింది. మొత్తం కేటాయించిన 23 కోట్ల 15 లక్షలతో 100% నష్టపరిహారం అందించి పదిహేను రోజుల్లోపు పనులు ప్రారంభిస్తాము. దీంతో కామారెడ్డి నియోజకవర్గానికి 80 వేల ఎకరాలు బాన్సువాడకు పదివేల ఎకరాలు ఎల్లారెడ్డి కి 30 వేల ఎకరాలు మెదక్ జిల్లా



రామాయంపేటకు 12 ఎకరాలు సాగునీటిని అందిస్తాం. కాంగ్రెస్ హయాంలోనే పూర్తి చేసి చూపిస్తాను. అలాగే గోదావరి జలాలు పూర్తిస్థాయిలో పైప్ లైన్లు మరమ్మతు చేసి కొత్త పైప్లైన్ వేసి 20 సంవత్సరాల వరకు తాగునీటి కొరత రాకుండా చూస్తా.వేసవికాలం వస్తున్నందున నీటి ఎద్దడి ఏర్పడకుండా అన్ని చర్యలు తీసుకోవాలి.గ్రామాల్లో మునిసిపాలిటీల్లో ప్రజాప్రతినిధుల పదవి కాలం పూర్తి అవడంతో. గ్రామాల్లో ప్రజాప్రతినిధులైన అధికారులైన ఇప్పుడు మీరే గ్రామాల్లో ఎలాంటి సమస్యలైనా పై అధికారులను సమన్వయం చేసుకుంటూ ఎలాంటి సమస్యలు రాకుండా చూసుకోవాలి. విధుల్లో అలసత్వం వహించి ప్రజలకు అందుబాటులో ఉండకుండా అసౌకర్యం కల్పిస్తే వారిపై చర్యలు ఉంటాయి.

మిషన్ భగీరథ అధికారులతో మాట్లాడుతూ అమృత్ కాల్ పథకంలో 93 కోట్ల రూపాయలతో తాగునీటి పనులు సమీక్ష జరపగా (గోదావరి జలాలు) 104 కిలోమీటర్ల నుండి రెండో పైపులైన్ పనులు ఇప్పటివరకు 24 కిలోమీటర్ల వరకు పూర్తయ్యాయి.మరో రెండు నెలల్లో రెండో లైను పూర్తవుతుంది



అన్నారు. ఫారెస్ట్ పర్మిషన్లు ఇబ్బంది ఉంటే వెంటనే పై అధికారులతో మాట్లాడి పర్మిషన్లు వారంలో వచ్చేలా చూస్తామన్నారు.కామారెడ్డి మున్సిపల్ పరిధిలో మిషన్ భగీరథ ద్వారా 7200 ఉచిత నల్ల కలెక్షన్లు కొత్తవి ఇస్తున్నామన్నారు ఈ వారంలో మొదలవుతాయని చెప్పారు స్లమ్ ఏరియాలలో ఎక్కువ కలెక్షన్లు ఇచ్చే ప్రయత్నం చేస్తున్నాను.కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని గ్రామాలతో కలిపి 11 ఎం ఎల్ డి నీరు అవసరం ఉండగా శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు నుండి 6 ఎం ఎల్ డి బుర్ర మత్తడి నుండి 1ఎం ఎల్ డి పెద్ద చెరువు నుండి 2.5 ఎం ఎల్ డి నీరు వస్తున్నాయి.రెండవ లైన్ పూర్తి అవుతాయి ఎలాంటి నీటి సమస్యలు ఉండవు అన్నారు. మున్సిపల్ అధికారులతో మాట్లాడుతూ వేసవి కాలం పట్టణంలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ట్యాంకర్లను ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

# శాంతి భద్రతల పరిరక్షణ కోసం రాపిడ్ యాక్షన్ ఫోర్స్ తో ఫ్లాగ్ మార్చ్

**జిల్లా ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి**





నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మే 03:

భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో విధులు నిర్వహిస్తున్న సీఆర్పీఎఫ్ లో ఒక భాగమైన ఆర్.ఏ.ఎఫ్ (రాపిడ్ యాక్షన్ ఫోర్స్) 1992 సంవత్సరంలో భారత హెూం మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో రాపిడ్ యాక్షన్ ఫోర్స్ ఒక విభాగాన్ని స్థాపించినది. దేశంలోని ఏ రాష్ట్రంలోనైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు మత ఘర్షణలు జరుగుతున్నప్పుడు అదుపు చేయడం ఈ ఫోర్స్ యొక్క ముఖ్య ఉద్దేశం.మన తెలంగాణరాష్ట్రంలో హాకింపేట్ సికింద్రాబాద్ నందు 99 బెటాలియన్ కలదు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలలో అవగాహన కార్యక్రమంలో భాగంగా జిల్లా భౌగోళిక పరిస్థితులను ఆకళింపు చేసుకోవడానికి మెదక్ జిల్లాకు రావడం జరిగింది.జిల్లా ఎస్పీ.డి. ఉదయ్ కుమార్ రెడ్డి ఐపీఎస్ ఆదేశానుసారంగా శనివారం మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ ఆధ్వర్యంలో మెదక్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా మెదక్ డిఎస్పి ప్రసన్న కుమార్ మాట్లాడుతూ ఆర్.ఏ.ఎఫ్ వారు మన జిల్లా యొక్క భౌగోళిక పరిస్థితులు తెలుసుకోవడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపినారు.జిల్లాలో ఏదైనా శాంతిభద్రతల,సమస్య మతఘర్షణలు జరిగినప్పుడు వెంటనే వచ్చి జిల్లా పోలీసులకు సహాయ సహకారాలు అందించి బందోబస్తు నిర్వహించి అదుపు చేయడం గురించి ఈ ఫ్లాగ్ మార్చ్ నరహిస్తున్నారు. ప్రజలకు సెన్స్ ఆఫ్ సెక్యూరిటీ మేమున్నామనే భరోసా కల్పించడం జరుగుతుందని తెలిపినారు.ఈ కార్యక్రమంలో మెదక్ ఏఆర్ డిఎస్పి.రంగా నాయక్ మెదక్ టౌన్ ఇన్స్ పెక్టర్ నాగరాజుతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో 35వ బ్రహ్మోత్సవ సమాహ్వానం

**వంశ పారంపర్య ఆలయ కమిటీ అధ్యక్షులు మధుసూదన్**






నీలగిరి వార్త:మెదక్ జిల్లా బ్యూరో:మే 03:

మెదక్ పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో వంశ పారంపర్య ఆలయ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ ఆధ్వర్యంలో 35 వ బ్రహ్మోత్సవ సమాహ్వాన ములు తేదీ 01-05-2025 గురువారం నుండి 04 -05-2025 ఆదివారం వరకు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖిలండ బ్రహ్మాండ శనివారం శ్రీ శ్రీనివాస పద్మావతి కళ్యాణోత్సవం, వేకువ జామున ఉదయం 5 గంటలకు సుప్రభాత సేవా తర్వాత అధ్యయనోత్సవం, పుణ్యవచనం, అంకురార్పన, రక్షాధారణ భక్తి కార్యక్రమాలు అంగరంగ వైభవంగా చేయడం జరిగిందని వంశ పారంపర్య ఆలయ కమిటీ అధ్యక్షులు మధుసూదన్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలను నాలుగు రోజులు పూజా కార్య క్రమాలతో పాటు కళ్యా ణోత్సవం అన్నదాన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం జరిగాయ న్నారు.ఈ బ్రహ్మోత్సవా లకు భక్తులు అధిక సంఖ్యలో వచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారన్నారు.

# గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థులను అభినందించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

-వేములవాడ మండలంలోనే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని మొదటి ర్యాంకు సాధించడం అభినందనీయం..



వేములవాడ మండల పదో తరగతి టాపర్ గా నిలిచిన గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని పొన్నం రశ్మినిని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అభినందించారు. 600 మార్కులకు గాను 586 మార్కులు సాధించి టాపర్ గా నిలవడంతో శనివారం క్యాంప్ ఆఫీసు లో ప్రభుత్వ విప్ రశ్మిని ని ఘనంగా సన్మానించారు అలాగే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని సానియ ఆర్ఫిన్ మెరుగైన ఉత్తీర్ణత సాధించటంతో ప్రత్యేకంగా సన్మానించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ... వేములవాడ మండలంలోనే గౌతమ్ మోడల్ స్కూల్ విద్యార్థిని మొదటి ర్యాంకును అలాగే జిల్లాలో రెండువ ర్యాంకు సాధించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులలో ఎల్లవేళలా పోరాడే తత్వం ఉండాలని, ఒకసారి తక్కువ మార్కులు వచ్చాయనీ కుంగిపోకుండా అనునిత్యం పోరాడుతూనే ఉండాలని, ప్రతి విద్యార్థి ఓటమిని పాఠంగా స్వీకరించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ బూర ఉమ రమేష్ డైరెక్టర్ శివ సాయి చరణ్ ప్రిన్సిపాల్ హరికిషన్ తదితరులు పాల్గొన్నారు.

# 20న దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలి





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈనెల 20వ తేదీన దేశవ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని కామారెడ్డి జిల్లా పరిపాలన అధికారి సహిద్ అహ్మద్ మసూర్ కి ఈనెల 20 తేదీన దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తామని సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఏఐటీయూసీ. తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం. ఏఐకేఎస్ మరియు జిల్లా సివిల్ సప్లై అమాలి కార్మికులు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా కార్యదర్శి పి. బాలరాజు మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సమ్మెలో పాల్గొనాలని అదేవిధంగా కార్మికుల 29 చట్టాలను నాలుగు కోడలుగా తీసుకురావడం జరుగుతుందని కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని ఆయన అన్నారు. అదేవిధంగా ఎనిమిది గంటల నుండి 12 గంటల వరకు కార్మికులకు పని పెంచడం జరిగిందని కార్మికులకు కనీస వేతనాలు పెంచకుండా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా సుప్రీంకోర్టు జీవో ప్రకారం 26 వేల జీతం ఇవ్వాలని ఆయన అన్నారు. అదేవిధంగా మోడీ ప్రభుత్వం 16 లక్షల 35 వేల కోట్ల రూపాయలు పెట్టుబడిదారులకు మాఫీ చేసిన చరిత్ర నరేంద్ర మోడీ దని కేంద్ర ప్రభుత్వము కాంటాక్ట్ కార్మికులను పర్మనెంట్ చేయకుండా కనీస వేతనాలు ఇవ్వకుండా కార్మికులను కాంట్రాక్టు విధానంతో శ్రమ దోపిడి గురి చేస్తున్నారని నిత్యవసర ధరలు పప్పులు పెట్రోల్ గ్యాస్ డీజిల్ పెంచిన కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సామాన్యులు బతికే పరిస్థితులు లేరని ఆయన అన్నారు. అదేవిధంగా రైతులకు గిట్టుబాటు ధర లేక అకాల వర్షం వల్ల నష్టపోయిన రైతులను కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోలేవని రైతుల సమస్యలు పరిష్కరించకుండా నకలి విత్తనాలు నకిలీ మందులు అరికట్టాలని రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో అసంఘటికంగా హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని మరియు ప్రైవేటీపరంలో ఉన్న ఎల్ఐసి బ్యాంకు రావాలా విద్య రైల్వే ఆర్టీసీ రంగాలను ప్రైవేటు అంబానీ ఆదాని లాంటి పెట్టుబడుదల నుండి విముక్తి చేయాలని 20వ తేదీన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె నిర్వహించడం జరుగుతుంది. అదేవిధంగా కామారెడ్డి జిల్లా సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారి రాజేందర్ కి సివిల్ సప్లై హమాలీల మరియు ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సమ్మె నోటీస్ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి.పీ. బాల్రాజ్ ఏఐటీయూసీ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు. ఎల్ దశరథ్. సివిల్ సప్లై హమాలీ నాయకులు జిల్లా నాయకులు ఎం కృష్ణ సాయిలు తెలంగాణ రైతు సంఘ జిల్లా కన్వీనర్ ఎం దేవయ్య ఎం ప్రవీణ్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన షబ్బీర్





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డిలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో ప్రభుత్వ సలహా దారు మొహమ్మద్ షబ్బీర్ అలీ కామారెడ్డి నియోజకవర్గానికి చెందిన వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) 42 చెక్కులను దాదాపు 22 లక్షల రూపాయలు లబ్దిదారులకు శనివారం పంపిణి చేశారు. ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ కామారెడ్డి నియోజకవర్గంలోనీ పలు గ్రామాలలోని బాధితులకు సీఎం సహాయ నిధి నుండి నిధులు మంజూరు చేయించడం జరిగింది అన్నారు.

అనారోగ్యంతో అప్పుల పాలైన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంతో కొంత ఉపశమనం కలిగిస్తాయి అన్నారు. పేదలకు సహాయంగా అండగా నియోజకవర్గ ప్రజల మంచి మాత్రమే కోరుకుంటామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు , కొత్త రేషన్ కార్డులు అర్హులకు త్వరలోనే అందజేయడం జరుగుతుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల కంటే ఎక్కువగానే అమలు చేస్తున్నాం అన్నారు.రుణమాఫీ చేసి చూపించాం, రైతు భరోసా అందిస్తున్నాం , మహిళలకు ఉచిత బస్సు 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ ,200 యూనిట్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నాం అన్నారు.రాజీవ్ యువ వికాసం పథకానికి నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కైలాస శ్రీనివాసరావు, రాజేందర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు.

# యక్షగాన రంగ స్థల కళలను కాపాడుకోవాలి

**రాష్ట్ర ఉద్యమ కారుల విభాగం కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి.**





నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లోని నర్సంగాపూర్ గ్రామము నందు నటరాజ కళామండలి వారు శ్రీశ్రీశ్రీ చిరుతల రామాయణ నాటక ప్రదర్శన కార్యక్రమమునకు ముఖ్య అతిథులు తెలంగాణ ఉద్యమ కారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళా తపస్వి యెల్ల పోశెట్టి రాజన్న సిరిసిల్ల ఉద్యమ కళాకారుల జిల్లా అధ్యక్షులు కనకయ్య రాజన్న సిరిసిల్ల జిల్లా మహాభారత రంగస్థలం కళాకారుల సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు కార్యదర్శిలు చందుర్తి మండల కళాకారుల విభాగం అధ్యక్షులు కార్యదర్శులు నర్సింగాపూర్ గ్రామ పుర ప్రముఖులు ప్రజాప్రతినిధులు మండలి అధ్యక్షులు కార్యదర్శులు కలిసి జ్యోతి వెలిగించి కొబ్బరికాయలు కొట్టి ప్రారంభించారు.అనంతరం కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ కళాతపస్వి యెల్ల పోశెట్టి మాట్లాడుతూ మరుగున పడిపోతున్న జానపద గాన వివిధ కళారూపాలను వెలికి తీయాలనే సంకల్పంతో నర్సింగాపూర్ గ్రామం తో పాటు ఇతర గ్రామ దాతల సహకారంతో మూడు రోజులపాటు చిరుతల రామాయణం నాటకం కళా ప్రదర్శనను ఏర్పాటు చేసిన పెద్దలందరికీ కళాకారుల రాష్ట్ర కమిటీ తరపున హృదయపూర్వక కళాభివందనలు తెలియజేస్తూ ఈ నాటక ప్రదర్శనను తిలకించడానికి విచ్చేసిన గ్రామ ప్రజలందరికీ పేరుపేరునా కోటి వందనాలు తెలుపుతూ వృద్ధాప్య కళాకారులు అందరికీ వృద్ధాప్య పింఛన్లను మంజూరు చేయాలి. కళాకారులు అందరికీ ప్రభుత్వ గుర్తింపు కార్డులను అందజేయాలని అలాగే యక్షగాన కళామండలికి వాయిద్య పరికరాలతో పాటు మైక్ సౌండ్ సిస్టం లను అందజేసి కళా మండలిని ఆదుకోవాలని అన్నారు. ఇందులో పాత్రధారులు శ్రీరాముడు బొడ్డు రాములు, రావణుడు- శ్రావణ పెల్లి శ్రీనివాస్, లక్ష్మణుడు- న్యాలకొండ అనంతరెడ్డి దశరథ మహారాజు గిరి రాజారామ్ సీత శ్రీరాముల శ్రీనివాస్ భరతుడు ఎడ్ల కుశాల్ తాటకి పల్లి రవి అహల్య ఎర్రం దేవయ్య, వ్యాఖ్యాత రెడ్డి వెంకట్ రెడ్డి కళాకారులు లక్ష్మణ్ నారాయణ రెడ్డి, మర్రి మల్లేశం ఇన్నారపు శ్రీనివాస్ దొంగరి లక్ష్మీరాజం గంగయ్య తిరుపతి జిన్నయ్య తో పాటు 30 మంది కళాకారులు కళలకు జీవం పోసారని తెలియజేశారు.

# మార్కెట్ యార్డ్ వడ్లు ఆరబోసుకోవడానికి సరైన స్థలం లేక రైతులకు ఇబ్బందులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

చందుర్తి రైతులు రైతు సంక్షేమ సంఘం నాయకులు స్థానిక నాయకులు



రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోనిలో గత కొన్ని సంవత్సరాల నుండి రైతులు ఎదుర్కొంటున్న పెద్ద సమస్య మార్కెట్ యార్డ్ వడ్లు ఆరబోసు కోవడానికి సరైన స్థలం లేక ఇప్పటికి ఏడుగురికి యాక్సిడెంట్ మరియు ఇద్దరు వ్యక్తులు చనిపోవడం జరిగింది దీనిపై గత 10 నుండి 15 రోజుల క్రితం ప్రభుత్వ విప్ సానుకూలంగా స్పందించి ఎమ్మార్వో కి తెలియజేయడం జరిగింది కానీ ఎమ్మార్వో సర్వే పేరుతో సర్వే చేయకుండా స్థలాన్ని సూచించడం ఆ స్థలం అటవీ ప్రాంతానికి ఆనుకొని ఉండడం 10 ఎకరాల లోపు ఉ ఒడడం ద్వారా రైతులు నిరాకరిస్తున్నారు మాకు ఎక్కడ చూపించిన 20 ఎకరాలకు తగ్గకుండా ఉండాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది ఒకవేళ ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే నిరాహార దీక్ష చేపట్టడానికి గాని కోర్టులో పిటిషన్ వేయడానికి గానీ రైతులు వెనుకడరని హెచ్చరించడం జరిగింది అలాగే వడ్ల కొనుగోలు విషయంలో తరుగు పేరిట లారీకి నాలుగు ఐదు బస్తాలు రైతులకు కోతవించడం జరుగుతుంది కాబట్టి ఎటువంటి తరుగు లేకుండా వడ్లు దించుకోవాలని ప్రభుత్వాన్ని కోరడం జరిగింది 2014 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం ప్రతి మండలానికి క్రికెట్ స్టేడియం నిర్మాణానికి స్థలము అవసరమని ప్రభుత్వం ఎమ్మార్వో కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఎమ్మార్వో చందుర్తి గ్రామ పంచాయతీ తీర్మానం కాపీ మండల పరిషత్ తీర్మానం కాపీ తో పాటు మేము 176 సర్వే నెంబర్లు లో 6 ఎకరాల 30 గుంటలు స్టేడియం కు కేటాయిస్తున్న మట్టు డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ అధికారులకు తీర్మానం కాపీలు సమర్పించినారు అప్పటినుండి ఇప్పటివరకు అద్దులు నిర్మించలేదు అట్టి జాగను రైతులకు వడ్లు ఆరబెట్టడానికి క్రికెట్ చేయడానికి రెండు రకాల ఉపయోగపడుతుంది కావున అట్టి జాగా హద్దులు ఏర్పాటు చేయమని మూడు సంవత్సరాల నుంచి ప్రతి ఎమ్మార్వోని చేతులెత్తి వేడుకుంటూ వినతి పత్రములు ఇవ్వడం జరుగుతున్నది వెంటనే హద్దులు ఏర్పాటు చేసి ఇట్టి భూమి గ్రామపంచాయతీ కి చేయవలసిందిగా ఎమ్మార్వో కి ఈరోజు వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రైతులు రైతు సంక్షేమ సంఘం నాయకులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# లచ్చాపేట గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం





కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

లచ్చాపేట్ గ్రామంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ కామారెడ్డి ఆధ్వర్యంలో ఉచిత పశువైద్యశిబిరం నిర్వహించడం జరిగింది. గ్రామంలో పశువైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి సంబంధించిన మందులను పంపిణీ చేయడం జరిగింది. వేసవికాలంలో పశువులకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి మరియు పశువుల ఆహార విధానాల గురించి పశు వైద్యులచే గ్రామస్తులకు తెలియజేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ లక్ష్మీరాజా గౌడ్, వైస్ చైర్మన్ మినుకూరి బ్రహ్మానందరెడ్డి, పి ఏ సి ఎస్ చెర్మన్ ఫుల్చాంద్ నాయక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మక్బూల్, నారా గౌడ్, రాజలింగం, సుదర్శన్ రావు, గోగు జ్యోతిరెడ్డి, వి డి సి చైర్మన్ దేవేందర్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జూకంటి శ్రీనివాస్ రెడ్డి, పశువైద్యులు, గోపాలమిత్ర సభ్యులు మరియు మార్కెట్ కమిటీ కార్యాలయ సిబ్బంది దర్శింగ్, రమేష్ గ్రామస్తులు పాల్గొన్నారు.

# పదిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థి జీవన్‌కు సన్మానం



నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

శాలువాతో సన్మానించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ పట్టణం లో పదవ తరగతి పరీక్షల్లో 585/600 మార్కులు సాధించిన వేములవాడ పట్టణానికి చెందిన కనికరపు జీవన్‌ను శనివారం ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ తన క్యాంపు కార్యాలయంలో బొకే అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అది శ్రీనివాస్ మాట్లాడుతూ చదువుల్లో ప్రతి విద్యార్థి రాణించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ తదితరులు ఉన్నారు.

# నీళ్లు లేక విలవిల్లాడుతున్న పట్టణ ప్రజలు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కేంద్రంలో నేటి సరఫరా ఎద్దడి కొనసాగుతుందని ఎం సి పి ఐ పార్టీ జిల్లా కార్యదర్శి జబ్బర్ మాట్లాడుతూ కామారెడ్డి పెద్ద చెరువు నీళ్లు సరిపడా ఉన్నప్పటికీ నీటి సరఫరా లో ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో కార్యాలయం వద్ద ఉన్న రెండు ట్యాంకులు గడి రోడ్డులో ఒక్క ట్యాంకులో నీటిని నింపడానికి సమస్యగా మారింది అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన అసలు ప్రజల గురించి పట్టించుకునే నాధుడే లేడు అన్న అన్నట్టుగా అధికారులు వ్యవహరించడం సరికాదన్నారు. ఇప్పటికైనా పట్టణంలో ట్యాంకర్లు పెంచి ప్రతి వార్డులో దినం తప్పించి దినం ట్యాంకర్లు పోయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ వేసవిని పట్టుకొని బతకాలంటే నీరు లేకపోతే ప్రజలు ఆశలు పడుతుంటే అధికారులు మాత్రం నిన్నటి మ్యాచ్ వివరించడం సరికాదని మున్సిపల్ అధికారులకు డిమాండ్ చేశారు.

# జై బాపు జై భీమ్ జై సమిధన్ కార్యక్రమంలో పాల్గొన్న వైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత గుప్తా



నీలగిరి వార్త :-

కంటోన్మెంట్ నియోజకవర్గంలో రెండో వార్డ్ లో జై బాపు, జై భీమ్, జై సమిధన్ కార్యక్రమంలో కంటోన్మెంట్ కోఆర్డినేటర్ తెలంగాణ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్పర్సన్ సీనియర్ అధికార ప్రతినిధి కల్వ సుజాత గుప్త . స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ మొదలైన వారు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమాభివృద్ధికే భూ భారతి: చేవెళ్ల ఎమ్మెల్యే "కాలే యాదయ్య





నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబ్ పేట్ మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించిన భూ భారతి చట్టం పై రైతులకు అవగాహన సదస్సులో పాల్గొన్న చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు "కాలే యాదయ్య".

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమాభివృద్ధి కోసమే ప్రభుత్వం భూ భారతి చట్టం తీసుకొచ్చిందన్నారు. భూవివాదాల సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టం ఎంతగానో దోహదపడుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్యే నవాబ్ పేట్ మండలానికి చెందిన లబ్ధిదారులకు మంజూరైన %=ం%.3,06,000/- (రూపాయలు మూడులక్షల ఆరువేలు) విలువ గల 8 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ,, ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్‌తో రవీందర్ యాదవ్ భేటీ

**కొత్తగా బాధ్యతలు స్వీకరించడంతో మర్యాదపూర్వక సమావేశం**

**కమిషనర్ దృష్టికి నియోజకవర్గంలోని సమస్యలు**

**త్వరలోనే చర్యలు తీసుకుంటామని కమిషనర్ హామీ**



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి నూతన జోనల్ కమిషనర్ హేమంత్ తో భారాస సీనియర్ నేత రవీందర్ యాదవ్ మర్యాదపూర్వకంగా సమావేశం అయ్యారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించడంతో ఆయనను కలిసిన రవీందర్ యాదవ్ సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నియోజవకర్గంలోని పలు సమస్యలను ఆయనకు వివరించినట్లుగా వెల్లడించారు. శేరిలింగంపల్లి అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలను కమిషనర్‌కు రవీందర్ యాదవ్ తెలిపారు. నియోజకవర్గం గురించి ఇద్దరి మధ్య సుదీర్ఘంగా చర్చ జరిగింది. శేరిలింగంపల్లి కమిషనర్ గా హేమంత్ రావడంతో అభివృద్ధి వేగంగా సాగుతుందన్న ధీమాను వ్యక్తం చేశారు. అలాగే సమావేశంలో పలు డివిజన్ లో చేపట్టాల్సిన పనులను, ప్రజలకు ఉన్న సమస్యలను వివరించారు. వాటిపై త్వరలోనే అధికారులతో సంప్రదించి తగిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ తెలిపారని రవీందర్ యాదవ్ వెల్లడించారు.

## రక్తదాన శిబిరానికి యువత కదిలి రావాలి

**ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు.**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:



బీబీపేట్ మండల కేంద్రంలోని వాసవి క్లబ్ లో తలసేమియా వ్యాధితో బాధపడుతున్న చిన్నారుల కోసం ఆదివారం ఉదయం 09 గంటలకు కామారెడ్డి రక్తదాతల సమూహం, ఇంటర్నేషనల్ వైశ్య ఆఫ్ ఫెడరేషన్, వాసవి క్లబ్ ల సంయుక్త ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐవిఎఫ్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ టూరిజం కార్పొరేషన్ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా రావడం జరుగుతుందని వారి 53వ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేస్తున్న రక్తదాతలకు ప్రశంస పత్రాలను,స్టీల్ వాటర్ బాటిల్లను అందజేయడం జరుగుతుందన్నారు. మండలంలో ఉన్న రక్తదాతలు పెద్ద సంఖ్యలో విచ్చేసి చిన్నారుల ప్రాణాలను కాపాడాలని విజ్ఞప్తి చేశారు. మరిన్ని వివరాలకు 9492874006 నెంబర్ కి సంప్రదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్,వాసవి క్లబ్ అధ్యక్షులు నాగభూషణం, కోశాధికారి రెడ్డిశెట్టి నాగభూషణం, మాజీ డిప్యూటీ గవర్నర్ దుద్దెల విశ్వప్రసాద్,అంతర్జాతీయ వాసవి కోఆర్డినేటర్ బాసెట్టి నాగేశ్వర్ బచ్చు రామచంద్రం లు పాల్గొనడం జరిగింది.

## 20 న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

**బహుజన వామపక్ష కార్మిక సంఘాల- జేఏసీ**




కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

మే 20న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులు బిఎల్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.సిద్ది రాములు పిలుపునిచ్చారు. హైదరాబాద్ నల్లకుంట లో గల బహుజన లెఫ్ట్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో శనివారం జరిగిన జేఏసీ రాష్ట్ర కమిటి సమావేశంలో తొమ్మిది బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ నాయకులు బిఎల్ టీయూ రాష్ట్ర అధ్యక్షులు దండి వెంకట్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎఐసిటియూ రాష్ట్ర నాయకులు కె.దానయ్య, ఎఐఎఫ్ టియూ రాష్ట్ర నాయకులు యాకన్న, టిబిఎన్ సియూ రాష్ట్ర నాయకులు చంద్రశేఖర్ ప్రసాద్, టీఎప్ టియూ రాష్ట్ర నాయకులు యాదగిరి, బిఎల్ టీయూ రాష్ట్ర నాయకులు గంగా శంకర్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్.సిద్ది రాములు మాట్లాడుతూ కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కార్మిక వర్గానికి కనీస వేతనం రూ 30 వేలు,ఈపిఎఫ్ పెన్షన్ 15 వేలలు అమలు చేయాలనిడిమాండ్ చేస్తూ 2025 మే 20న దేశవ్యాప్త సమ్మెలోబహుజన కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని బహుజన వామపక్ష కార్మిక సంఘాల జేఏసీ విజ్ఞప్తి చేస్తున్నది ఆయన తెలిపారు.

## గడ్డం శ్రీనివాస్ యాదవ్‌ను ఘనంగా సన్మానించిన భేరి రామచంద్ర యాదవ్

శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి



బిల్డర్ ప్రసాద్ యాదవ్, అందేలా కుమార్ యాదవ్ హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్గా గడ్డం శ్రీనివాస్ యాదవ్ ఎన్నికైన సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్.

రెజ్లింగ్ క్రీడాకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్ గడ్డం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. హైదరాబాద్ బషీర్ బాగ్ ఫతేమైదాన్ క్లబ్ లో గడ్డం శ్రీనివాస్ యాదవ్ ను అసోసియేషన్ నాయకులు అసోసియేషన్ ఛైర్మెన్ గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను ఘనంగాసన్మానించారు. అనంతరం గడ్డం శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ... ప్రభుత్వ ఉద్యోగాల్లో రెజ్లింగ్ క్రీడాకారుల కోటాను నిషేదించారని... దానిని పునరుద్ధరించాలని కోరారు. రెజరర్లు శరీరకాంగ దృఢంగా ఉంటారని... పోలీస్ ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. అలాగే రెజరర్లు పోటీలలో పాల్గొనడం వల్ల చదువుల్లో వెనుకబడుతున్నారని... అటెండెన్స్ లేని కారణంగా వారిని ఎగ్జామ్స్ రాయించడానికి కూడా అనుమతించడం లేదని తెలిపారు. వారికి అటెండెన్స్ లో మినహాయింపు ఇవ్వాలని... అలాగే యువ రెజరర్లకు ఉన్నత చదువులు చదవడానికి తన వంతు సహకారం అందిస్తామని గడ్డం శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ గడ్డం శ్రీనివాస్ యాదవ్ చాలా మంచి నాయకత్వం లక్షణాలున్న మనిషన్నారు. హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ చైర్మన్గా నియమాతులైనందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ మంచి పోరాటపటిమ గల వ్యక్తిని ఎన్నుకున్నారని ఆయన రెజ్లింగ్ క్రీడాకారుల పట్ల అంకితభావంతో పనిచేసి వారికి తగిన విధంగా కృషి చేస్తారని ఆశిస్తున్నానని అన్నారు గ్రామీణ స్థాయి నుండి క్రీడాకారులను ప్రోత్సహించాలి కుస్తీ పోటీ ఆసక్తి గల యువతి యువకులకు ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవాలి వారికి కోచింగ్ సమయంలో దాదాపు నెలకు వేలు ఖర్చు వస్తుంది ప్రభుత్వం పూర్తిగా మద్దతు తెలిపాలి కుస్తీ పోటీ క్రీడాకారులకు ప్రభుత్వం విద్యా ఉద్యోగ లో అవకాశాలు కల్పించాలి అని అన్నారు జిల్లాస్థాయి రాష్ట్రస్థాయి రాష్ట్రస్థాయి జాతీయస్థాయి లెవెల్లో ఈ క్రీడాన్ని ప్రభుత్వాలు ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, హైదరాబాద్ డిస్ట్రిక్ట్ రెజ్లింగ్ అసోసియేషన్ ప్రెసిడెంట్ బి సంతోష్ యాదవ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్ శైలేంద్ర సింగ్, వైస్ ప్రెసిడెంట్ కిరణ్ యాదవ్,వైస్ చైర్మన్ షేక్ సలాం బిన్ అబ్దుల్లా, జనరల్ సెక్రటరీ నజీర్ కుల్లాకి, ట్రెజరర్ ఖాలెద్ బామస్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహ్మద్ అస్లాం జాయింట్ సెక్రటరీ లింగం తదితరులు పాల్గొన్నారు.

## వేచరేణిలో దళిత యువకుడిపై దాడిచేసిన ఆర్ఎస్ఎస్ బిజెపి నేతలను తక్షణమే అరెస్ట్ చేయాలి



**- దళిత ప్రజా సంఘాల డిమాండ్**

తాండూరు / మే 3 :

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేణి గ్రామానికి చెందిన ఊపిరి అజయ్ కుమార్ అనే దళిత యువకుడి పై ఆర్ఎస్ఎస్ బిజెపి వి హెచ్ పి భజరంగ్ దళ్ దుండగులను తక్షణమే అరెస్ట్ చేయాలని దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం దళిత ప్రజా సంఘాల ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు శ్రీనివాస్, కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పల్లి మల్కన్న, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు కొత్తూరు చంద్రయ్య మాట్లాడుతూ సభ్య సమాజం తలదించుకునేలా దళిత యువకుడిని విపరీతంగా కర్రలతో కొడుతూ నగ్నంగా ఊరేగిస్తూ తాళ్లతో కాళ్లు చేతులు కట్టేసి గుడి గోడకు నిలబెట్టి విపరీతంగా దాడి చేసిన మతోన్మాదులను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.

ఆ దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు తో పాటు హత్యానేరం క్రింద కేసు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు ఉత్తర భారత దేశంలో బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులపై మూక దాడులు జరిగినట్లే తెలంగాణా లో కూడా జరుగుచున్నాయని చెప్పారు.

సభ్య సమాజం తలదించుకునేలా మతం పేరుతో భారత్ మాతాకీ జై అంటావా లేదా అని దళితుల మీద దాడి చేయడం అమానుషమని చెప్పారు. మతిస్థిమితం లేని దళిత యువకుడు గుడిని కాలుతో తన్నాడని ఆరోపిస్తున్న మతోన్మాదులు ఆతనిపై పోలీసులకు పిర్యాదు చేయవచ్చు కానీ చటాన్ని చేతుల్లోకి తీసుకొని దాడి చేయడం దారుణమని చెప్పారు. ఒకపక్క ఆర్ఎస్ఎస్ చీఫ్ ఒకే కులం ఒకే మతం ఒకే గుడ్ అని స్థాయిలో ప్రచారం చేస్తూన్న కింది స్థాయిలో ఉన్న బిజెపి ఆర్ఎస్ఎస్ బజరంగ్దళ్ పరిషత్ నాయకులు ఈ రకంగా దాడి చేయడం దుర్మార్గమని హెచ్చరించారు. తక్షణమే ఆ దుండగులను తక్షణమే అరెస్ట్ చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పి జిల్లా నాయకులు డప్పు మహేందర్,కేఎన్పిఎస్ జిల్లా నాయకులు గుమ్మడి రత్నం, కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు ఎడ్ల సురేష్, నేటి నాయకులు బలరాం, నరేష్, ఎమ్మార్పీఎస్ నాయకులు రవికుమార్ వెంకటేష్,దళిత నాయకులు, ప్రకాష్, బాల స్వామి ధనియాలుశానప్ప,మల్కప్ప,తదితరులు పాల్గొన్నారు.

## చట్టబద్ధంగా బీసీ రిజర్వేషన్లు ఖరారయ్యేదాక స్థానిక ఎన్నికలు జరుపరా?

**ఇటు ఎన్నికలు జరుపక అటు కేంద్ర నిధులు రాక గ్రామాల అభివృద్ధి ఎలా సాధ్యం...**

**పాలాస నరేందర్ అధ్యక్షులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం**

**బీసీ రిజర్వేషన్ల జాప్యంతో ఎన్నికలు లేక కేంద్ర నిధులు రాక గాంధీజీ కలలు కన్న గ్రామాల అభివృద్ధి కుంటు పడుచుండెను.**

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



స్థానిక సంస్థలకు గత ఏడాది నుండి ఎన్నికలు లేకపోవడం తో గ్రామాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వ నిధులు విడుదల కాకపోవడంతో మహాత్మా గాంధీ కలలుకన్న గ్రామాల అభివృద్ధి కుంటుపడి గ్రామీణ ప్రాంతాలలోని ప్రజలకు మాలిక సదుపాయాలు కరువగుచుండేనని త్వరగా కుల గనన కార్యక్రమాన్ని చేపట్టి జనాభా ప్రాతిపదికపై రిజర్వేషన్లు చట్టబద్ధంగా శాస్త్రీయంగా సంపూర్ణంగా రాజ్యాంగ బద్ధంగా చేపట్టి స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన 15 వ ఆర్థిక సంఘం నిధులను విడుదల చేసి మహాత్మా గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యంను కొనసాగించాలని యధావిధిగా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మౌలిక సదుపాయాలను కల్పించాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలను ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం అధ్యక్షులు పొలాస నరేందర్ కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉభయ సభల ఏకగ్రీవ తీర్మానంతో గవర్నర్ ఆమోదంతో కేంద్ర ప్రభుత్వంకు స్థానిక సంస్థల ఎన్నికల్లో విద్య ఉపాధి ఉద్యోగాల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ పంపిన బిల్లులు ఆమోదం లభిస్తాయని రాష్ట్ర బీసీ సంఘాలు ఎదిరి చూస్తున్న సమయంలో దేశ వ్యాప్తంగా జనగణనతో పాటుగా కులగణన కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లుగా కేంద్ర ప్రభుత్వం ప్రకటించడం జరిగిం దని కులగణన సర్వే చేపట్టడం రాష్ట్ర ప్రభుత్వా లకు అధికా రం లేదని రాష్ట్ర ప్రభుత్వాలు చేపట్టిన సమగ్ర కుటుంబ ఇం టింటా కూలగణన సర్వే చట్టబద్ధం కాదని ఆశాస్త్రీయమని కేంద్ర ప్రభుత్వం ప్రకటించడంతో రాష్ట్ర ప్రభుత్వం కులగణన సర్వే నిర్వహించి,బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించాలని కోరుతూ,కేంద్ర ప్రభుత్వం ఆమోదం కొరకు పంపిన బీసీ రిజర్వేషన్ బిల్లులు ఆమోదం పొందే అవకాశాలు ఉన్నాయ లేదా స్పష్టంగా తెలియడం లేదని,దీనిపై అధికారికంగా స్పష్టత ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వంను నరేందర్ అన్నారు కేంద్ర ప్రభుత్వము దేశవ్యాప్తంగా చేపట్టే కులగణన సర్వేకు మాత్రమే చట్టబద్ధత ఉంటుందని బీసీ జనాభా లెక్కలను తేల్చి,బీసీ రిజర్వేషన్లను ఖరారు చేసి పార్లమెంట్లో చట్టబద్ధంగా ఆమోదం పొందే వరకు స్థానిక సంస్థల ఎన్నికల పరిస్థితి ఏంటని ,గ్రామాల ప్రరిస్థితి ఏంటని నరేందర్ తన ఆవేదనను వ్యక్త పరుస్తూ సుమారు 14 నెలల నుండి ఎన్నికలు లేక, కేంద్ర ప్రభుత్వం నిధులు రాక గ్రామాల అభివృద్ధి కుంటు పడుచుండేనని ,గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కరువగుచుండేనని త్వరగా కూలగణన సర్వేనుప్రారంభించాలనిబీసీరిజర్వే షన్లు చట్టబద్ధంగా శాస్త్రీయంగా సంపూర్ణంగా ఆమోదం పొందే లాగ కృషి చేయాలని కేంద్ర ప్రభుత్వంను నరేందర్ కోరారు.

## 2025 ఫలితాలలో కివి విద్యార్థుల హవా

వరంగల్ సిటీ నీలగిరి వార్త.

ఇటీవల విడుదలైన ఎస్ఎస్సి ఫలితాలలో కివి పాఠశాల విద్యార్థులు అద్భుతమైన ఫలితాలను సాధించారు.

పేంట్ కర్ .లిఖిత .577 సల్ల .వినూత్న 576 చిదురాల ప్రశాంత్ 576, సుంకరి సాయి అంజన్ 574 దొంత సంజన 572 మార్కులు సాధించగా 500 పైచిలుకు మార్కులు 33 మంది విద్యార్థులు సాధించారని పాఠశాల ప్రిన్సిపల్ దాసి సతీష్ మూర్తి తెలిపారు ఇట్టి విద్యార్థులను పాఠశాల ఆవరణలో అభినందించారు ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్ ,పాఠశాల డైరెక్టర్ దాసి రజిని ,అధ్యాపక బృందం మురళి, శాంతకుమారి, రమేష్, ఇంతియాజ్, రాకేష్, వెంకటేశ్వర్లు,




శ్రీధర్ పాల్గొన్నారు.

## పరిశుద్ధ కార్మికులకు అండగా ఉందాం కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ ముదిరాజ్



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిధి

శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల శ్రీకృష్ణ కాలనీలో జిహెచ్ఎంసి పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేసిన గచ్చిబౌలి డివిజన్ కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ ఎల్. వెంకటేష్ ముదిరాజ్. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల దినోత్సవం సందర్భంగా పరిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉదయమే లేచి చుట్టుపక్కల పరిసర ప్రాంతాలను ఎక్కడికి అక్కడ శుభ్రపరుస్తూ వారు పనిలో నిమగ్నమై పోతారు వారిని గౌరవించుకోవడం మన బాధ్యత అంటూ తెలియజేశారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ ఆర్.వి. కర్ణన్, జోనల్ కమిషనర్ హేమంత్ సహదేవరావు పలు ప్రాంతాలను సందర్శించారు



శేరిలింగంపల్లి నీలగిరి వార్త ప్రతినిది

అధికారులతో కలిసి, గచ్చిబౌలి నుండి కొండాపూర్ వరకు జరుగుతున్న ఫేజ్-2 శిల్పా లేఅవుట్ ఫ్లైఓవర్ పనుల పురోగతిని సమీక్షించడానికి నడిచారు. ఈ నెలాఖరు నాటికి పనులు పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులను ఆదేశించారు. భూ సేకరణ ప్రక్రియ పూర్తయిన తర్వాత సర్వీస్ రోడ్డు పూర్తవుతుందని ప్రాజెక్ట్ ఇంజనీర్లు ఆయనకు తెలియజేశారు. %ు%-సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా ఖాజాగూడ జంక్షన్‌లోని ప్రతిపాదిత ఫ్లైఓవర్ మరియు అండర్‌పాస్ స్థలాన్ని కూడా కమిషనర్ సందర్శించారు. మల్కం చెరువు వద్ద, పారిశుధ్యం మరియు వీధి కుక్కల బెడద గురించి వాకర్ల ఫిర్యాదులకు ప్రతిస్పందనగా, సమస్యలను పరిష్కరించాలని మరియు ప్రజల భద్రత మరియు సౌకర్యాన్ని నిర్ధారించాలని ఆయన అధికారులను ఆదేశించారు. సరస్సులోకి వర్షపు నీరు ఎలా వస్తుందో కూడా ఆయన ఆరా తీశారు. దుర్గం చెరువు మరియు సమీప నివాస ప్రాంతాల నుండి నీరు వస్తున్నట్లు అధికారులు వివరించారు. సరస్సులోకి వర్షపు నీరు రాకుండా నిరోధించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కమిషనర్ అధికారులను ఆదేశించారు. తనిఖీ సమయంలో, డి.సి ప్రశాంతి, ఎస్ ఈ శంకర్ మ ఇతర అధికారులు కమిషనర్‌తో కలిసి పాల్గొనారు.

## నిబద్ధతకు ఎల్లారెడ్డి అభివృద్ధికి మారుపేరు శాసనసభ్యులు మదన్ మోహన్

**మార్కెట్ కమిటీ చైర్మన్ మా రెడ్డి రజిత వెంకటరామిరెడ్డి**

నీలగిరి వార్త ఎల్లారెడ్డి:-



ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ఎల్లారెడ్డి బస్టాండ్, ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఈనెల 15 తారీఖున ప్రారంభించడానికి ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్కు అధికారులకు ఆ దేశాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రజిత వెంకట రామిరెడ్డి మాట్లాడుతూ దశాబ్దాలుగా వెనుక బడ్డ ప్రాంతాన్ని శాసనసభ్యులు చిత్తశుద్ధితో ముందుకు తీసుకోబో తున్నందుకు ఇదొక తార్కానమని తెలియజేయడం జరిగింది.

## చలివేంద్రం ఏర్పాటు చేసిన స్థానిక కార్పొరేటర్ గందె కల్పన నవీన్




వరంగల్ సిటీ నీలగిరి వార్త.

28 డివిజన్ పిన్నవారి స్టిట్ బాగ రద్దిగా ఉండే ప్రాంతంలో వ్యాపార కోసం వచ్చే బాటసారుల కోసం చల్లని నీరు అందించడం కోసం కార్పొరేటర్ గందే కల్పన నవీన్ చలివేంద్రం ప్రారంభించడం జరిగింది .ఈ కార్యక్రమంలో గందే తలాంక్ భువన్ కొత్తపెల్లి రాజేష్ కళ్యాణ్ ఉపుల అనిల్ తంగేల పెల్లి శ్రీనివాస్ ఇంద్ర విహారి అఖిల్ రాము శివ పాల్గొన్నారు.

# అక్నాపూర్ గ్రామంలో 5,7న యక్షగాన ప్రదర్శన



నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

కనుమరుగు అవుతున్న జానపద కళల్లో యక్షగానాలు ఒకటి. మానవ సంబంధాలు, సంస్కృతి సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు ప్రతిబింబింపజేసేవి యక్షగనాలు. అలాంటి యక్షగానమే దక్షయజ్ఞం (వీరభద్ర విజయం) కీ "శే తలారి చంద్రయ్య పంతులు గారి ఆశీస్సులతో మళ్ళీ ఇప్పుడు అక్నాపూర్ గ్రామంలో 25 సంవత్సరాల తర్వాత పురుడు పోసుకుంది. అడుగంటి పోతున్న జానపద కళలను వెలికి తీసి సజీవంగా నిలబెట్టే ప్రయత్నంలో భాగంగా నవాబుపేట్ మండలము అక్నాపూర్ గ్రామంలోని కళాకారులు గత నెల రోజుల నుంచి దక్షయజ్ఞం అనే యక్షగానాన్ని సాధన చేసి ఈ నెల 5,7 తేదీలలో ప్రదర్శించబోతున్నారు. గజాసురుడు ఇంద్రుని పై దండెత్తి ఓడించి స్వర్గాధిపత్యం వహించిన తర్వాత ఇంద్రుడు గత్యంతరం లేక బ్రహ్మ విష్ణువులను సంప్రదిస్తాడు వారు గజాసురుని సంహరించేవాడు ఆ పరమశివుడు ఒక్కడే అని ముగ్గురు కలిసి శివుడి దగ్గరికి కైలాసం వెళ్లి విషయం వివరిస్తారు. శివుడు గజాసురుని సంహరించడం తదుపరి దక్షుడు యజ్ఞం చేయడం యజ్ఞానికి శివున్ని ఆహ్వానించడం కోసం కైలాసం వెళ్లి పిలవడం అదే సమయంలో శివుడు ప్రమథ గణంబులచేత కొలువుతీరి ఉండడం దక్షునకు స్వాగతం పలకడానికి శివునికి కుదరక పోవడం చేత ఆగ్రహించిన దక్షుడు నిరీశ్వర యాగానికి సిద్ధపడతాడు. ఇది తెలిసిన పార్వతి శివుడు వద్దని చెప్పినా వినకుండా దక్షుడి యజ్ఞానికి వెళుతుంది. ఆ యజ్ఞంలో దక్షుడు పార్వతిని అవమానించడం ఆమె అవమానాన్ని తట్టుకోలేక అగ్నిలో దూకి చనిపోవడం ఇది తెలిసిన శివుడు వీరభద్రుడిని సృష్టించి దక్షుణ్ణి సంహరించడానికి పంపించడం ఇతివృత్తంగా యక్షగానం కథ కొనసాగుతుంది. ఇలాంటి యక్షగానాలకు ప్రజలు ఎప్పుడు బ్రహ్మరథం పడతారని ఆదరిస్తారని కళాకారులు సంతోషంతో విషయాన్ని వెలిబుచ్చడం జరిగింది.మండల పరిధిలోని గ్రామాల ప్రజలు పెద్దఎత్తున అందరూ రాగలరని అన్నారు.

# దేవన్నపేటలోని దేవాదుల పంపు హౌస్‌ను సందర్శించిన మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి



హనుమకొండ నీలగిరి వార్త.

దేవన్నపేట లోని దేవాదుల పంపు హౌస్ ను సందర్శించి, త్వరితగతిన పనులు పూర్తి చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారులతో రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గారు నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు పాల్గొన్నారు. అనంతరం ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ నిర్మాణ పనులను మంత్రులు, ఎమ్మెల్యేలు పరిశీలించారు.ఈ సందర్భంగా సమీక్షా సమావేశంలో దేవాదుల ప్రాజెక్టును పూర్తి స్థాయిలో అందుబాటులోకి రావాలంటే దానికి చేపట్టాల్సిన పనులను ఎమ్మెల్యే కడియం శ్రీహరి మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారు. దేవాదుల ప్యాకెజీ-6పనులను వేగంగా పూర్తి చేయాలని కోరారు. అలాగే ధర్మసాగర్ నుండి ఘనపూర్ రిజర్వాయర్ కు నిరంతరం రెండు పంపులు రన్నింగ్ అయితేనే స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి, వర్ధన్నపేట, జనగామ నియోజకవర్గాల రైతులకు సాగు నీరు అందించగలమణి అందుకు తగిన చర్యలు తీసుకోవాలని మంత్రులకు తెలిపారు. అనంతరం మంత్రులు మాట్లాడుతూ దేవాదుల ప్రాజెకక్టును పూర్తి చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉన్నది.2ఏళ్లలో దేవాదులను 100శాతం పూర్తి చేస్తాం. నిర్దేశించిన ఆయకట్టుకు సాగు నీరు అందిస్తాం.తక్కువ ఖర్చులో ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించాలన్నదే ప్రభుత్వ ఆలోచన.నీటి పారుదల శాఖకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తోంది. అందులో భాగంగానే 23వేల కోట్ల నిధులను నీటి పారుదల శాఖకు కేటాయించింది. ఈ ఆర్థిక సంవత్సరంలోనే 5లక్షల కొత్త ఆయకట్టుకు సాగు నీరు అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకు అనుగుణంగానే పనులు పూర్తి చేసే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కేఆర్ నాగరాజు, యశస్విని రెడ్డి, నీటి పారుదల శాఖ స్పెషల్ సెక్రెటరీ ప్రశాంత్ జీవన్ పాటిల్, జిల్లా కలెక్టర్, నీటి పారుదల శాఖ ఉన్నతతాధికారులు, అధికారులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిఘా నీడలో నీట్ ప్రవేశ పరీక్ష




వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆదివారం జరగనున్న నీట్ (యూ.జి) పరీక్ష సజావుగా నిర్వహించేందుకు వరంగల్ పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ అధికారులతో వీడియో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ అధికారులకు పలు సూచనలు చేస్తూ మధ్యాహ్నం 2 గంటల నుండి 5 గంటల వరకు జరగనున్న ఈ పరీక్షకు అభ్యర్థులను కేంద్రంలోనికి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 01:30 గంటల వరకు మాత్రమే అనుమతించాలని. అన్ని పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాల్సి ఉంటుందని.పరీక్ష కేంద్రాల వద్ద 163 బి.యన్.యస్.యస్, /(144) సెక్షన్ అమలులో ఉంటుందని, సెంటర్ల వద్ద గుంపులు, గుంపులుగా తిరగడానికి వీలులేదని, 100 మీటర్స్ వపల ఉన్న అన్నీ జిరాక్స్ షాప్ మూసివేయాలన్నారు. అభ్యర్థులు, ఇన్విజిలేటర్స్ ఎవ్వరూ ఎలక్ట్రానిక్ పరికరాలను పరీక్ష కేంద్రాలలోనికి తీసుకొని వెళ్లరాదన్నారు. అన్నీ పరీక్ష కేంద్రాలు సిసి కెమెరాల పర్యాయవేక్షణలో ఉంటాయన్నారు. సంబంధిత పోలీస్ అధికారులు ప్రతి ఒక్క అభ్యర్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసిన అనంతరం పరీక్ష కేంద్రంలోనికి అనుమతించాలని, పరీక్షా సమయంలో పెట్రోలింగ్ నిర్వహిస్తూ.. పటిష్ట బందోబస్తు నిర్వహించాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు. అలాగే పరీక్ష కు హాజరయ్యే అభ్యర్థులకు సీపీ సూచనలు చేస్తూ అభ్యర్థులు అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు, 2- పాస్ పోర్ట్ సైజు ఫొటోలు, 1- పోస్ట్ కార్డ్ సైజ్ ఫోటోలను తప్పనిసరిగా తీసుకొని రావాలని అన్నారు.అభ్యర్థులు, ఇన్విజిలేటర్లల యొక్క ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు పరీక్ష కేంద్రంలోనికి అనుమతించేది లేదని, అలాగే షూస్, సాక్స్, బెల్ట్, బంగారు,వెండి, ఇతర ఆభరణాలు పరీక్ష కేంద్రంలోకి అనుమతించబడవని, ఇవి లేకుండా అభ్యర్థులు పరీక్షకు రావాలని ఫుల్ షర్ట్స్‌కి అనుమతి లేదని, హాఫ్ హ్యాండ్ షర్ట్స్ మాత్రమే వేసుకోవాలి. ట్రాన్స్పరెంట్/ పారదర్శకంగా ఉండే వాటర్ బాటిల్స్ కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. అడ్మిట్ కార్డ్ నందున్న సూచనలు పాటిస్తూ.. పరీక్ష కేంద్రాలకు సకాలంలో హాజరు కావాలని పోలీస్ కమిషనర్ అభ్యర్థులు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్, అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్ తో పాటు ఐటీ కోర్, కమ్యూనికేషన్ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ గవర్నర్ దంపతులకు ఘన సత్కారం

**కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆశీర్వాదాలు**

**కొత్తా దంపతుల వివాహ వార్షికోత్సవంలో విద్యార్థులకు స్కాలర్షిప్**





ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి మే 3:

ఉమ్మడి ఖమ్మం జిల్లాల వాసవి క్లబ్ గవర్నర్ విఎన్, గోల్డెన్ కె సి జి ఎఫ్ కొత్తా వెంకటేశ్వరరావు జయలలిత వివాహ వార్షికోత్సవ కార్యక్రమాలను ఆ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మొదట స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో కొత్తా దంపతులు పూజలు నిర్వహించి పూజారి నుండి ఆశీర్వాదాలు అందుకున్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం జిల్లా కార్యాలయంలో జిల్లా క్యాబినెట్ తరఫున వాసవి క్లబ్ గవర్నర్ కొత్తా వెంకటేశ్వర రావు జయలలిత దంపతులకు శాలువాలు కప్పి మెమెంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం జిల్లా క్యాబినెట్ గోల్డ్ రాధాకృష్ణ గుంటుపల్లి దివాకర్ గుప్తా మా శెట్టి వరప్రసాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి చంద్రరావు రీజియన్ చైర్మన్ కొత్తూరు రమేష్ వాసవి క్లబ్ నాయకులు తదితరులు మాట్లాడుతూ సీనియర్ అడ్వకేట్ ఉమ్మడి ఖమ్మం జిల్లా వాసవి క్లబ్ గవర్నర్ కొత్తా వెంకటేశ్వరరావు సేవా కార్యక్రమాలలో ముందుండి అందరికీ ఆదర్శంగా నిలిచారన్నారు. పలు సంఘాలలో ఆయన అనేక బాధ్యతలు నిర్వహిస్తూ ప్రజలకు సేవలందిస్తున్నారన్నారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షలను అత్యున్నత మార్కులు సాధించిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయలు చొప్పున నగదు అందజేశారు. అనంతరం స్థానిక గాంధీ చౌక్ లో మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొంకిమళ్ళ మృత్యుంజయరావు. బూరెలే పుల్లారావు, ఎర్రం రామకృష్ణ, కడవెండి రామ్మోహన్ రావు, ఆకుల సతీష్, వెచ్చా హరిబాబు, ఆత్మకూరు రామారావు, సుగుణ శ్రీహరి, కొదుమూరి మోహనరావు, రాయపూడి జయరాం, వేముల శశికళ, బుద్ధ శ్రీదేవి, గన్నారపు వాసవి, కొదుమూరి భద్రయ్య, వల్లాల యుగంధర్, రాయపూడి రవికుమార్, ఎడమ కంటి రామారావు, బిక్కుమల్ల ప్రదీప్ కుమార్, సోమ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# దేవాదుల ప్రాజెక్టు ను పూర్తి స్థాయిలో పూర్తి చేస్తాం



**రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి.**

**దేవాదుల పంపు హౌజ్‌లో వివిధ అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రులు**

హనుమకొండ నీలగిరి వార్త.

హనుమకొండ దేవాదుల ప్రాజెక్ట్ కు సంబంధించిన అన్ని దశలను పూర్తిస్థాయిలో పూర్తి చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు.

శనివారం హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట శివారులో ని దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ ను రాష్ట్ర సాగునీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ రెడ్డి, స్టేషన్ ఘన్పూర్, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ, పాలకుర్తి, జనగామ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కే ఆర్ నాగరాజు, నాయిని రాజేందర్ రెడ్డి, మామిడాల యశస్విని రెడ్డి, పల్లా రాజేశ్వర్ రెడ్డి, మేయర్ గుండు సుధారాణి, రాష్ట్ర నీటిపారుదల శాఖ ప్రత్యేక కార్యదర్శి ప్రశాంత్ జీవన్ పాటిల్, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. హెలికాప్టర్ ద్వారా హైదరాబాద్ నుండి నేరుగా దేవన్నపేటలో ఏర్పాటు చేసిన హెలిపాడ్ వద్ద మంత్రులు దిగగా ఎమ్మెల్యేలు, కలెక్టర్, తదితరులు పుష్పగుచ్ఛాలను అందజేశారు. దేవాదుల పంపు హౌజ్ స్టేషన్ చేరుకున్న మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి టన్నెల్ ను పరిశీలించారు. అనంతరం దేవాదుల పంపు హౌజ్ పనుల పురోగతి, ఇతర అంశాలపై సాగునీటిపారుదల శాఖ అధికారులతో మంత్రులు సమీక్ష నిర్వహించారు.

అనంతరం మీడియాతో రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల ప్రాజెక్ట్ అన్ని దశలను పూర్తి చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందులో భాగంగానే దేవాదుల పంప్ హౌస్ ను సందర్శించి, పనుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లాకు సంబంధించి సాగునీరు, ధాన్యం కొనుగోలు, తదితర అంశాలపై సమీక్షించేందుకు జిల్లాకు వచ్చినట్లు పేర్కొన్నారు. దేవాదుల మూడు పైపు లైన్ల పంపులను ఆన్ చేసి సాగునీరు అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. దేవాదుల పంప్ హౌస్ నుండి ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఉన్న దేవాదుల పైపులను మంత్రులు పరిశీలించారు.ఈ సందర్భంగా సాగునీటి పారుదల శాఖ ఈఎన్సి అనిల్ కుమార్, సీఈ అశోక్ కుమార్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



ముదిగొండ నీలగిరి వార్త మే 3.

ముదిగొండ మండలాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకెళ్లే లక్ష్యంతో రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక మరియు ఇంధన శాఖల మంత్రి భట్టి విక్రమార్క మల్లు శనివారం మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పలుప్రధాన అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి, ప్రజలకు అభివృద్ధి పట్ల ప్రభుత్వం నిబద్ధతను చాటిచెప్పారు. బాణా పురం ఎస్సీ కాలనీ నుంచి మంగాపురం తండా వరకు రూ. 8.50 కోట్లు వ్యయంతో నిర్మించనున్న బిట్‌మెన్ రోడ్డు పనులకు, నాచెపల్లి నుంచి బాణాపురం తండా వరకు రూ. 6.70 కోట్ల వ్యయంతో నిర్మించనున్న మరో ఆర్‌అండ్‌బి బిటి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అలాగే, ముదిగొండ మండల కేంద్రంలో రూ. 22 కోట్ల వ్యయంతో నిర్మించనున్న 50 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. మండలంలోని 27 గ్రామాల్లో రూ. 4 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 84 అంతర్గత రహదారి నిర్మాణ పనులు, అలాగే పాల ఉత్పత్తి కేంద్రంలో రూ. 15 లక్షలతో నిర్మించనున్న శీతలీ కరణ కేంద్ర ప్రహరీ గోడ నిర్మాణ పనులకు కూడా శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఉపముఖ్య మంత్రి మాట్లాడుతూ, "ప్రతి అభివృద్ధి పనిని వేగవంతంగా ప్రారంభించి, నాణ్యతపై రాజీ పడకుండా, నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేయాలి. ప్రజల అవసరాలను గుర్తించి ప్రభుత్వం ప్రతినిత్యం పని చేస్తోంది," అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి మరియు గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు విజయలక్ష్మి, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి డా. బి. కళావతి బాయి, పంచాయతీ రాజ్ ఇఇ వెంకట్ రెడ్డి, డిఇ కెవికె. శ్రీనివాసరావు, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక ప్రజలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# ఎంపీ రవిచంద్ర నివాసంలో మున్నూరు కాపుల సమావేశం



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మున్నూరుకాపు తెలంగాణ రాష్ట్ర సంఘం కార్యవర్గం ఎన్నికలు జూన్ (వచ్చే నెల)లో జరుగుతాయి.ప్రస్తుతం కొనసాగుతున్న కార్యవర్గం కాల పరిమితి ఈ నెల 5వతేదీ (మే)తో పూర్తవుతుండడంతో సంఘం ప్రముఖులు హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర నివాసంలో శనివారం సమావేశమయ్యారు.సంఘం రాష్ట్ర అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జూన్ మాసంలో కార్యవర్గం ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు.ఈ ఎన్నికల నిర్వహణకు సంబంధించి సీబీఐ మాజీ డైరెక్టర్ జే.డీ. లక్ష్మీ నారాయణ,ఐఆర్ఎస్ మాజీ అధికారి మంగపతి, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ ఎర్రా నాగేంద్ర బాబులతో కూడిన కమిషన్ ను ఏర్పాటు చేస్తూ, వీరికి సహాయకులుగా సీనియర్ న్యాయవాదులు అనిల్ లవంగాల, ఊసా రఘులను నియమిస్తూ సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది.

ఈ ఎన్నికల నిర్వహణకు మున్నూరుకాపు సంఘం జిల్లా శాఖల అధ్యక్షులు, నియోజకవర్గ కో-ఆర్డినేటర్లు, మండల శాఖల అధ్యక్షులు, సంఘానికి చెందిన ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రముఖులు సహకరించాల్సిందిగా అపెక్స్ కౌన్సిల్ విజ్ఞప్తి చేసింది.ఈ సమావేశానికి సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, ప్రముఖులు సుంకరి బాలకిషన్ రావు,వీరమల్ల ప్రకాష్,సీ.విఠల్, మీసాల చంద్రయ్య, బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి,మంగళారపు లక్ష్మణ్,ఆకుల రజిత్,ఊసా రఘు, అనిల్ లవంగాల, డాక్టర్ పీఎల్ఎన్ పటేల్,చందు జనార్ధన్,మరికల్ పోత సుధీర్ కుమార్,ఆవుల రామారావు,బేతి శ్రీధర్,తూము మనోజ్ తదితరులు హాజరయ్యారు.అపెక్స్ కౌన్సిల్ చేసిన తీర్మానాలను సంఘం ప్రముఖులు రౌతు కనకయ్య,గాలి అనిల్ కుమార్,తూడి ప్రవీణ్,చల్లా హరిశంకర్ బలపర్చారు.సమావేశంలో "జై మున్నూరుకాపు జైజై మున్నూరు కాపు","వర్ధిల్లాల్లి వర్ధిల్లాల్లి మున్నూరుకాపుల ఐక్యత వర్ధిల్లాలి"అంటూ నినాదాలు చేశారు.

# దళిత యువకుడి పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

**మతిస్థిమితం లేని యువకుడిపై దాడి అమానుషం!**

**నిందితులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి**

**ప్రజా సంఘాల జేపీసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్.**



హనుమకొండ నీలగిరి వార్త.

మతిస్థిమితం లేని దళిత యువకుడిపై దాడి చేసిన దుండగులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ మాదాసి సురేష్ డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని గూనిపర్తి లో ఆయన మాట్లాడుతూ ఇటీవల సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం వేచరేని గ్రామంలో బేడ బుడగ జంగానికి చెందిన మతిస్థిమితం లేని యువకుడు అజయ్ కుమార్ ఆంజనేయ స్వామి గుడిలోకి ప్రవేశించాడనే కారణంతో కొందరు వ్యక్తులు సభ్య సమాజం తలదించుకునేలా కాళ్లు చేతులు కట్టివేసి బట్టలూడదీసి నగ్నంగా ఊరేగింపు చేస్తూ దాడి చేయడం అమానుషమని తెలిపారు.ప్రజా ప్రభుత్వంలోనూ దళితులపై దాడులు నిత్యకృత్యంగా జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.నిందితులను కఠినంగా శిక్షించాలని లేకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో దళిత ప్రజా సంఘాల నాయకులు మోరే ఐలయ్య,మోరే సుభాష్, ముత్యాల వెంకటేష్, గిన్నారపు బాబు,మోర్ జయ, మోరే సౌందర్య, మోరే శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# సినీనటుడు విజయ్ దేవరకొండ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి



దేవరకొండ నీలగిరి వార్త

గిరిజనుల ఆత్మగౌరవాన్ని కించపరిచే వ్యాఖ్యలు చేసిన సినీ నటుడు విజయ్ దేవరకొండపై చర్య తీసుకోవాలి! 26-04-2025న జరిగిన 'రెట్రో' సినిమా ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో విజయ్ దేవరకొండ చేసిన వ్యాఖ్యలు గిరిజనుల మనోభావాలను తీవ్రంగా దెబ్బతీశాయి. "500 సంవత్సరాల క్రితం వారు బుద్ధి లేకుండా కొట్టుకున్నారు" అనే వ్యాఖ్యలతో పాటు, ఉగ్రవాదులతో పోల్చేలా మాట్లాడటం అసహ్యాకరమైనది, హేయమైనది. ఈ వ్యాఖ్యలు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం శిక్షార్హమైనవి. గిరిజన సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ తరఫున కొండమల్లెపల్లి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగింది...

